teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 350 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 3 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి



ఆరోపిస్తున్న రైతుల ఆత్మహత్యల వివరాలు ప్రభుత్వానికి పంపాలని సవాల్

చనిపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ఆదుకుంటాం

2





## ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ఐడితో లింక్ తప్పనిసరి : కేంద్రం

లింక్ చేసుకోకపోతే- లబ్ది పొందలేరని స్పష్టం చేసిన కేంద్రం

లింకేజీ గడువు 30రోజులుగా నిర్ణయం

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఆరోగ్య పథకం ఆయుష్మాన్ భారత్ దేశవ్యాప్తంగా కోట్లాదిమంది పేద, దిగువ మధ్యతరగతి కుటుంబీకులకు నాణ్యమైన వైద్య సౌకర్యాన్ని అందించడానికి కేంద్రం ప్రవేశపెట్టిన పథకం ఇది. 2018 సెప్టెంబర్‌లో ఈ పథకం అమల్లోకి వచ్చింది. దీనికింద అయిదు లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్య చికిత్స పొందవచ్చు. దీనిపై తాజాగా కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సిజిహెచ్ఎస్) కింద లబ్ధిదారులకు కేటాయించిన గుర్తింపుకార్డుతో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ఐడితో లింక్

మిగతా 2 లో



## కేఎంసీలో నియామకాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

52 పోస్టులు భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రకటన విడుదల

.. వివరాలు 2లో



# కొనుగోళ్లలో కోత!

తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం సేకరణకు కోత విధిస్తోన్న కేంద్రం

తెలుగు రాష్ట్రాల్లో తగ్గిన బియ్యం కొనుగోళ్లు

ప్రతీ ఏటా తగ్గుతోన్న బియ్యం ఉత్పత్తి

ఆంధ్రప్రదేశ్‌లో 36 శాతం, తెలంగాణలో 28 శాతం తగ్గుదల

దేశవ్యాప్తంగా ఏడుశాతం తగ్గుదల

## బియ్యం కొనుగోళ్లలో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివక్ష

దేశవ్యాప్తంగా బియ్యం ఉత్పత్తిలోనే వివిధ రాష్ట్రాల మధ్య వ్యత్యాసం ఉంటే పండిన ధాన్యాన్ని సేకరించడంలో కూడా కేంద్రం ఉత్తరాది రాష్ట్రాలకు, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతోంది. అందునా ప్రత్యేకించి ఆంధ్రా, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ధాన్యం సేకరణకు కేంద్రం భారీగా కోత విధిస్తోంది. ఈ రెండు రాష్ట్రాల్లో బియ్యం కొనుగోళ్లలో కూడా భారీ వ్యత్యాసముంది.



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్):ఈ ఏడాదిలో ఆంధ్రప్రదేశ్‌లో 36 శాతం, తెలంగాణాలో 28 శాతం మేర బియ్యం కొనుగోలు పడిపోయిందని స్వయానా ఎఫ్‌సిఐ నివేదికే వెల్లడిచింది. కేంద్రం తెలుగు రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతోందనడానికి ఈ నివేదికే సాక్ష్యంగా నిలుస్తోంది. ఈ ఏడాది బియ్యం సేకరణ విషయాలకొస్తే (2023-24

మిగతా 2 లో



## రేవంత్ చేసిందేమీ లేదు, ఈటల చేయబోయేదీ లేదు

### రేవంత్ రెడ్డి, ఈటల రాజేందర్ లక్ష్యంగా కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్): రేవంత్ రెడ్డి, ఈటల రాజేందర్ లక్ష్యంగా మాజీ మంత్రి కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి మల్కాజిగిరికి చేసిందేమీ లేదని, బీజేపీ తరపున పోటీ చేస్తున్న ఈటల రాజేందర్ కూడా కేంద్రం నుంచి రూపాయి తెచ్చిందేమీ లేదని చెప్పారు. మోసం చేస్తున్న వీరిని ఓడించి బీఆర్ఎస్ పార్టీని మల్కాజిగిరి సీటులో గెలిపించాలని ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ

మిగతా 2 లో

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎప్పటి నుంచో జరుగుతోంది

బీఆర్ఎస్ హయాంలో మంత్రులు, సొంత ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్

మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎప్పటి నుంచో జరుగుతోందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రులు, సొంత ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారంటూ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు

మిగతా 2 లో



## సుప్రీంకోర్టులో రాందేవ్ బాబా భేషరతు క్షమాపణలు

ఆధునిక వైద్యంపై తప్పుడు ప్రచార ప్రకటనలపై సవాల్ చేసిన ఎంసీఐ

తదుపరి విచారణను ఏప్రిల్ 10కి వాయిదా

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్) ఆధునిక వైద్యాన్ని కించపరుస్తూ పతంజలి వస్తువుల్లో వ్యాధి, రోగ నిరోధక శక్తి ఉంటుందంటూ ప్రచారం చేసిన యోగాగురు రాందేవ్ బాబా సుప్రీంకోర్టులో భేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఆధునిక వైద్యంపై తప్పుడు ప్రచారం చేస్తూ పతంజలి ప్రొడక్ట్స్ ప్రకటనలు ఇవ్వటాన్ని సవాల్ చేస్తూ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

మిగతా 2 లో



## ఆర్బిఐ 90వ వార్షికోత్సవ సందర్భంగా రూ. 90 నాణం విడుదల

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) 90వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక 90 రూపాయల నాణాన్ని తయారు చేసింది. సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ ప్రత్యేక నాణాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ తదితరులు పాల్గొన్నారు. 90 రూపాయల

మిగతా 2 లో

## సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన మందకృష్ణ మాదిగ

సిగ్గు లేని కడియం శ్రీహరిని పార్టీలోకి ఎలా తీసుకుంటావ్ అంటూ ఫైర్



.. వివరాలు 2లో



## ఖాజిపూర ఘటనలో ముదిరాజ్‌లదే విజయం

హైకోర్ట్ లో వాదనలు వినిపించిన అడ్వకేట్ డీఎల్.పాండు ముదిరాజ్

హై కోర్ట్ కి వెళ్లి మద్దతు తెలిపిన మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

.. వివరాలు 2లో



## డీఎస్సీ దరఖాస్తుల గడువు పొడిగింపు

జూన్ 20 వరకు పొడిగిస్తూ విద్యాశాఖ నిర్ణయం

2

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎప్పటి నుంచో జరుగుతోంది

**మొదటి పేజీ తరువాయి**

చేశారు. ఓ మీడియా చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. 2014 సంవత్సరం చివరి నుంచే ఫోన్ ట్యాపింగ్ మొదలైందని ఆరోపించారు. అయితే, తాటికొండ రాజయ్య ఉప ముఖ్యమంత్రిగా ఉండగా.. ఆయనను బర్తరఫ్ చేసే సమయంలో తాము కేసీఆర్ ఎందుకు ఓ దళిత బిడ్డను పదవి నుంచి తొలగిస్తున్నారంటూ ప్రశ్నించామని తెలిపారు. అందుకు సమాధానంగా ఆయన తన దగ్గర అన్ని అధారాలు ఉన్నాయని చెప్పారని పేర్కొన్నారు. దీంతో అక్కడ నుంచి తాము అందరి ఫోన్లు కూడా ట్యాప్ అవుతున్నట్లుగా గుర్తించామని ఈటల రాజేందర్ తెలిపారు.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ఐడితో లింక్ తప్పనిసరి : కేంద్రం

**మొదటి పేజీ తరువాయి**

చేయడాన్ని తప్పనిసరి చేసింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ లింకేజీ తప్పనిసరి అని వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీ చేసింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి సీజీహెచ్ఎస్ కింద లబ్ది పొందాలనుకునే ప్రతి ఒక్కరూ కూడా బెనిఫిషియరీ ఐడీని ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ఐడీతో లింక్ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అలా లింక్ చేసుకోకపోతే- లబ్ది పొందలేరు. ఈ లింకేజీ ప్రక్రియ కోసం 30 రోజుల పాటు గడువు విధించింది. దీని వల్ల సీజీహెచ్ఎస్ లబ్ధిదారుల డిజిటల్ హెల్త్ ఐడీని సృష్టించడం, వారి హెల్త్ రికార్డులన్నింటినీ కూడా భద్రపర్చవచ్చని కేంద్రం తెలిపింది. సీజీహెచ్ఎస్ లేదా ఆయుష్మాన్ భారత్ అకౌంట్ ఐడీ నంబర్‌లో ఆ హెల్త్ రికార్డులన్నీ కూడా పదిలంగా ఉంటాయని వివరించింది. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం 1954లో అమలులోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందించే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం దీన్ని అమలులోకి తెచ్చింది. 75 నగరాల్లో 41 లక్షల మందికి పైగా లబ్ధిదారులు ఈ పథకం పరిధిలో ఉన్నారు. దీన్ని ఆయుష్మాన్ భారత్ పరిధిలోకి చేర్చింది నరేంద్ర మోదీ ప్రభుత్వం.

## కేఎంసీలో నియామకాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

వరంగల్, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్): కాకతీయ మెడికల్ కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిన వైద్య విద్యాబోధకుల నియామకాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్వెల మోహన్‌దాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నోటిఫికేషన్ ద్వారా 52 పోస్టులు భర్తీ చేయనున్నమని, వాటిలో ప్రొఫెసర్ పోస్టులు 7, అసోసియేట్ ప్రొఫెసర్లు 18, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 23, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు 22 మందిని నియమించనున్నట్లు తెలిపారు. అనుభవం కలిగిన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవడానికి కేఎంసీ వెబ్‌సైట్ %ఔఔఔ.ఎఎఎ.ఎస్త్రశ్రీ.ఎశీఎ% నందు పూర్తి సమాచారం పొందవచ్చునని తెలిపారు. దరఖాస్తుదారులు ఏప్రిల్ 6వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న ఇంటర్వ్యూకు పూర్తి ధ్రువపత్రాలతో హాజరు కావాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టులో రాందేవ్ బాబా భేషరతు క్షమాపణలు

**మొదటి పేజీ తరువాయి**

సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత రాందేవ్ కోర్టుకు హాజరుకావాలని లేకపోతే తీవ్ర చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది సుప్రీంకోర్టు. తదుపరి విచారణను ఏప్రిల్ 10కి వాయిదా వేసింది. ఈ క్రమంలోనే 2024, మంగళవారం రోజున సుప్రీంకోర్టుకు హాజరయ్యారు రాందేవ్. దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెబుతున్నాను పతంజలి సరుకును మార్కెటింగ్ చేసే సమయంలో తప్పుడు ప్రకటనలు ఇచ్చినట్లు అంగీకరించారు రాందేవ్. కరోనా సమయంలో అల్లోపతి కంటే పతంజలి మందులు వాడితే కరోనా రాదు అన్నట్లు ఆయన ప్రచారం చేయటాన్ని తప్పుబట్టింది కోర్టు. పతంజలి ఉత్పత్తుల్లో వ్యాధులను నయం చేసేటువంటి మందులు లేవని అంగీకరిస్తూ సుప్రీంకోర్టులో రాందేవ్ బేషరతు క్షమాపణలు చెప్పారు. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ చట్టం 1954 కింద రోగాలకు చికిత్స చేస్తామంటూ ప్రచారం చేస్తున్న అన్ని పతంజలి ఉత్పత్తుల అన్ని ప్రకటనలను వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది.

**సుప్రీం సీరియస్**

పతంజలి దయాబెటిస్, ఆస్తమా వంటి వ్యాధులను ఆయుర్వేదిక్ మందులు, యోగాతో పూర్తిగా నయం చేస్తుందని అడ్వటైజింగ్ చేయడాన్ని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ తప్పుబట్టింది. రామ్ దేవ్ బాబా మెడిసిన్ వాడకంపై వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఐఎంఎ కోర్టుకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు రామ్‌దేవ్‌పై భారత శిక్షాస్మృతి (ఐపీసీ)లోని 188, 269, 504 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కోవిడ్ -19 వ్యాక్సినేషన్‌కు వ్యతిరేకంగా పతంజలి వ్యవస్థాపకులు రామ్ దేవ్ బాబా క్యాంపెయిన్ నిర్వహించిందని ఆరోపిస్తూ ఐఎంఎ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు బెంచ్ విచారించింది. పతంజలి ఆయుర్వేదిక్ వ్యాధుల్ని వెంటనే, పూర్తిగా నయం చేస్తుందని చేసిన యాడ్స్ పై సుప్రీం కోర్టు సీరియస్ అయింది. ఫిబ్రవరి 27 న ధిక్కార నోటీసులు పంపించింది. మళ్లీ కోర్టు అనుమతించే వరకూ పతంజలి ఆయుర్వేదిక్ మెడికల్ ఉత్పత్తులపై ఎలాంటి యాడ్స్ ప్రకటించవద్దని కోర్టు ఆదేశించింది. ఇలాంటి ఫాల్స్ ఇన్ఫర్మేషన్ తో యాడ్స్ పబ్లిసిటీ చేసినందుకు పతంజలిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మళ్లీ మంగళవారం విచారణ సందర్భంగా సుప్రీంకోర్టులో హాజరైన రాందేవ్ బాబా తన తప్పు ఒప్పుకుని బేషరతుగా కోర్టుకు క్షమాపణలు చెప్పారు. వివరణ ఇచ్చేందుకు పతంజలికి మరో ఛాన్స్ ఇస్తూ విచారణను ఏప్రిల్ 10కి వాయిదా వేసింది.

## ఖాజిపూర ఘటనలో ముదిరాజ్ లదే విజయం

హైదరాబాద్, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్): ఇటీవల కాలంలో సిద్దిపేట జిల్లా, ఛాంపల్లి మండలం, ఖాజిపూర గ్రామానికి చెందిన ముదిరాజ్ లపై రాజకీయ నాయకులు ఒత్తిడి వలన ముదిరాజ్ లను గ్రామం బహిష్కరణ ( సహాయ నిరాకరణ) చేసిన విషయం విదితమే. ఈ విషయమై మంగళ వారం హైకోర్ట్ లో వాదనలను ముదిరాజ్ ల పక్షాన వినిపించిన హై కోర్ట్ అడ్వకేట్ DL పాండు ముదిరాజ్ ఈ వాదనలో ప్రభుత్వ GO 74 ప్రకారం స్కిల్ టెస్ట్ నిర్వహించడం, GO 6 ప్రకారం చెరువు విస్తీర్ణం, GO 4 ప్రకారం ఫిషింగ్ రైట్స్, 268 GO ప్రకారం ఫిషింగ్ రైట్స్ ముదిరాజ్ లకే అని వాదనలు వినిపించి ఖాజి పూర్ గ్రామంలోనీ ముదిరాజ్ లకు సభ్యత్వాలు ఇచ్చే విధంగా DL పాండు ప్రభుత్వ న్యాయవాది ముందు వాదనలు వినిపించినారు. ఈ వాదనలకు సంతృప్తి చెందిన జడ్జ్ ముదిరాజ్ లకు అనుకూలంగా తీర్పు వెలువరించడం జరిగిందని MEPA మెపా - ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ విషయంపై నేడు ఖానిపూర్ గ్రామ ముదిరాజ్ ల పక్షాన ముదిరాజ్ లకు మద్దతుగా హైకోర్ట్ లో మెపా నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖాజీపూర గ్రామ ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు పెండెల గణేష్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి పిట్ల భూపతి ముదిరాజ్ లతో పాటు మెపా నాయకులు పెండ్యాల కృష్ణ, న్యాయవాది శివ,ఈర్ల చెరాలు, అన్నే బోయిన రవీందర్, రమేష్ లతో పాటు ముదిరాజ్ బందువులు పాల్గొన్నారు.

## డీఎస్సీ దరఖాస్తుల గడువు పొడిగింపు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డీఎస్సీ (టిఎస్ డిఎస్సి 2024) పరీక్షకు దరఖాస్తుల గడువును విద్యాశాఖ పొడిగించింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆన్‌లైన్ అప్లికేషన్లకు మంగళవారంతో గడువు ముగియగా, జూన్ 20 వరకు పొడిగించింది. దీంతో అభ్యర్థులు రూ.1000 చొప్పున దరఖాస్తు రుసుం చెల్లించి జూన్ 20 రాత్రి 11.50గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించుకోవచ్చు. అలాగే, డీఎస్సీ పరీక్ష తేదీలనూ అధికారులు ఖరారు చేశారు. జులై 17 నుంచి 31 వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. వీటిలో 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలుబీ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 220 స్కూల్ అసిస్టెంట్, 796 ఎస్జీటీ ఉద్యోగాలు ఉన్నాయి. రాష్ట్రంలో అత్యధిక ఖాళీలు హైదరాబాద్‌లో 878 ఉండగా ఆ తర్వాత అత్యధికంగా నల్గొండ జిల్లాలో 605, నిజామాబాద్‌లో 601, ఖమ్మం 757, సంగారెడ్డి 551, కామారెడ్డి 506 చొప్పున ఖాళీలను భర్తీ చేయనున్నారు.

## ఆర్బీఐ 90వ వార్షికోత్సవ సందర్బంగా 90 రూ. నాణం విడుదల

**మొదటి పేజీ తరువాయి**

నాణాన్ని 99.99 శాతం స్వచ్ఛమైన వెండితో తయారు చేశారు. 40 గ్రాములు బరువున్న ఈ నాణానికి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. అయితే ఇది ప్రజల వినియోగానికి మాత్రం అందుబాటులో ఉండదు.

**ప్రత్యేక నాణెం ఎలా వివరాలు**

ఈ నాణెం మధ్యలో ఆర్బీఐ చిహ్నం ఉంటుంది. దాని క్రింద RBIఏ90 అని అక్షరాలు ముద్రించారు. ఇది సంస్థ దీర్ఘకాల చరిత్రను, భారతదేశ ఆర్థిక శక్తిలో దాని ప్రాముఖ్యతను సూచిస్తుంది. దీనిపై ఉండే అశోక స్తంభం, లయన్ క్యాపిటల్, భారతదేశ సాంస్కృతిక వారసత్వం, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీక. జాతీయ నినాదం సత్యమేవ జయతే అని కాయిన్ కింద భాగంలో దేవనగరి లిపిలో రాశారు.

# కొనుగోళ్లలో కోత

**మొదటి పేజీ తరువాయి**

ఖరీఫ్ మార్కెట్ సీజన్ ప్రారంభమైన అక్టోబర్ 1 నుంచి ఈ ఏడాది మార్చి 31)కి 45.44 మిలియన్ టన్నుల బియ్యం మాత్రమే సేకరించినట్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) తెలిపింది. గతేడాది కంటే ఈ ఏడాది బియ్యం సేకరణ 7.3 శాతం తగ్గింది. గతేడాది 49.01 మిలియన్ టన్నులు సేకరిస్తే ఈ ఏడాది టాప్‌గా 45.44 మిలియన్ టన్నులను మాత్రమే సేకరణ జరిగింద ఎఫ్‌సిఐ తెలిపింది. అయితే ప్రభుత్వ 52.5 మెట్రిక్ టన్నుల లక్ష్యం గా ఉంది.

చత్తీస్‌గఢ్ ఫిబ్రవరి 4నాటికి 8.3 మిలియన్ టన్నుల సేకరించిందని ఎఫ్‌సిఐ తెలిపింది. గతేడాది 5.87 మిలియన్ టన్నులు సేకరించిన చత్తీస్‌గఢ్ ఈ ఏడాది తన లక్ష్యాన్ని మించి, 7.82 మిలియన్ టన్నులు సేకరించింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని బియ్యం కొనుగోళ్లను పరిశీలిస్తే ప్రతి ఏడాది పశ్చిమ బెంగాల్ ప్రధాన బియ్యం ఉత్పత్తి గల రాష్ట్రంగా ఉంటుంది. కాగా, గతేడాది 2.07 మిలియన్ టన్నులు సేకరణ అయితే, ఈ ఏడాది 0.78 మిలియన్ టన్నులకు పడిపోయింది.

పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలతోపాటు ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో డిసెంబర్ చివరి నాటికి బియ్యం సేకరించగా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో జనవరి 31, తూర్పు యుపిలో ఫిబ్రవరి 29 కల్లా బియ్యం సేకరణ జరిగింది. దీన్నిబట్టి ఎఫ్‌సిఐ లెక్కల ప్రకారం పంజాబ్‌లో 12.41 మిలియన్ టన్నులు సేకరణ అయినట్లు తెలుస్తోంది. హర్యానా 12.19 మిలియన్ టన్నులతో గతేడాది కంటే ఈ ఏడాది రెండు శాతం పెరిగిందని ఎఫ్‌సిఐ తెలిపింది. హర్యానాలో 2022-23లో 3.95 మిలియన్ టన్నులు కాగా ఇప్పుడు 3.94 మిలియన్ టన్నులే సేకరణ అయిందని ఎఫ్‌సిఐ పేర్కొంది.



## రేవంత్ చేసిందేమీ లేదు, ఈటల చేయబోయేదీ లేదు

**మొదటి పేజీ తరువాయి**

పరిధిలోని మేడ్చల్‌లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ మంచి సేవ చేసే గుణమున్న రాగిడి లక్ష్మారెడ్డిని మనం గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థిని తీసుకొచ్చి మన మీద రుద్దే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. మల్కాజిగిరిలో బీజేపీతోనే తమకు పోటీ అని స్పష్టం చేశారు. పదేళ్లలో మోడీ చేసిందేమిటీ? అని ప్రశ్నించారు. పదేళ్లలో కేసీఆర్ పాలనలో చేసిందేంటో ఒక్కసారి చూసుకోవచ్చు అని చెప్పారు. కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారు. వాటిని మేము చెప్తాం. ఈటల రాజేందర్ దమ్ముంటే మోడీ మల్కాజిగిరికి ఏం చేసిండో చెప్పి ఓట్లు అడగాలి అని కేటీఆర్ సవాల్ విసిరారు. బీజేపీ మల్కాజిగిరికి చేసింది గుండుసున్నా అని తెలిపారు. రోడ్ల అభివృద్ధికి కోసం పదేళ్లు కంటోన్మెంట్‌లో భూములు కావాలని అడిగితే పట్టించుకోలేదని గుర్తుచేశారు. తెలుగు అధికారి గిరిధర్ అనే వ్యక్తి ద్వారా ఆ ఫైల్ కదిలిందని చెప్పారు. కానీ ఇది కూడా రేవంత్ రెడ్డి తన గొప్పతనంగా చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మందికి పుట్టిన బిడ్డలను నా బిడ్డలని చెప్పుకునే తత్వం రేవంత్ రెడ్డి. సిగ్గు, శరం ఉండాలి. బీఆర్ఎస్ పార్టీ చేసిన పనులను నేను చేశానని చెప్పుకోవటానికి. మొన్నటి దాకా బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అన్న రేవంత్ ఇప్పుడు గత గవర్నమెంట్ బీజేపీతో లొల్లి పెట్టుకుందంటున్నావ్ అని తెలిపారు. కాంగ్రెసోళ్లు పచ్చి మోసగాళ్లు అని ధ్వజమెత్తారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పిన ఉద్యోగాలు ఇయ్యాలే అని వివరించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు రేవంత్ రెడ్డి నీ ఖాతాలో వేసుకుంటే విద్యార్థులు చైతన్యవంతులు మీ అంతు చూస్తారు' అని కేటీఆర్ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, బీజేపీ మల్కాజిగిరికి చేసింది గుండుసున్నా అని గుర్తు చేశారు. కానీ మోడీ దేవుడని బండి సంజయ్ అంటాడు. అసలు మోడీ ఎవరికీ దేవుడు? అని ప్రశ్నించారు. 'ధరలు పెంచినందుకా, మహిళలకు దేవుడా, ఏం అభివృద్ధి చేసిండని దేవుడు' అని నిలదీశారు. ఈటల రాజేందర్‌పై కేటీఆర్ విరుచుకుపడ్డారు. 'రుణమాఫీ చేయలేదని మాట్లాడుతున్న ఈటల రాజేందర్‌కు సిగ్గు ఉందా? నువ్వు ఆర్థిక మంత్రి ఉన్నప్పుడే కేసీఆర్ రూ.16 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసింది' అని గుర్తు చేశారు. మోడీ మాత్రం రూ.14 లక్షల కోట్ల రుణమాఫీ పెద్ద పారిశ్రామిక వేత్తలకు చేశాడని ఆరోపించారు. ఏం ముఖం పెట్టుకొని బీజేపీ ఓట్లు అడుగతదో ఈటల చెప్పాలని సవాల్ విసిరారు. మల్కాజిగిరిలో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా బీజేపీకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఇక్కడ కాంగ్రెస్‌కు ఓటేస్తే బీజేపీకి ఓటేసినట్లే అని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీలోకి వెళ్లే మొట్ట మొదటి వ్యక్తి జంపింగ్ జపాంగ్ రేవంత్ రెడ్డే. రేవంత్ రెడ్డి బీజేపీలో వెళ్లటం పక్కా' అని కేటీఆర్ మరోసారి పునరుద్ఘాటించారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలనీ నేరవేర్చాలని సవాల్ విసిరారు. రుణమాఫీ చేస్తా అన్న పొంకనాల రెడ్డి రేవంత్ రెడ్డి ఎక్కడ? అని ప్రశ్నించారు. రుణమాఫీ అయినవాళు కాంగ్రెస్‌కు ఓటు వెయ్యండి మిగతా వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని సూచించారు. రేవంత్ రెడ్డి పొంకనాల పోశెట్టిగా అభివర్ణించారు. మహిళలకు రూ.2,500, గ్రూప్ 2 నోటిఫికేషన్, కరెంట్ కోతలు తదితర విషయాలపై రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలు మోసపోవాలనే కోరుకుంటారు అని రేవంత్ రెడ్డి ముందే చెప్పాడని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పు జరగకుండా చూసుకోవాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ ఉందంటే అది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. మల్కాజిగిరి ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

## ఏప్రిల్ 3న మొదలుకానున్న పదో తరగతి పరీక్షల మూల్యాంకనం

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్): పదో తరగతి పరీక్షల మూల్యాంకనం ఈనెల 3 నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. సెయింట్ జాన్ హైస్కూల్‌లో సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేశారు. రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మూల్యాంకనం కొనసాగనుంది. ఇందుకోసం జిల్లావ్యాప్తంగా 563 మంది ఏఈలు, 94 మంది సీఈలు, 230 మంది ప్రత్యేక సహాయకులుగా ఉపాధ్యాయులను నియమించారు. అసిస్టెంట్ కోడింగ్ అధికారులుగా 8 మంది, కోడింగ్ సహాయకులుగా మరో 60 మందిని నియమించారు. డీఈవో, డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్ స్ట్రాంగ్‌రూమ్ ఇన్‌చార్జీగా, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్‌గా వ్యవహరించనున్నారు.

**తప్పిదాలకు పాల్పడితే**

పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్‌లో తక్కువ సమయంలో ఎక్కువ జవాబు పత్రాలు మూల్యాంకనం చేసి డబ్బులు దండుకోవాలనే వారిపై కొరడా ఝుళిపించనున్నారు. దీంతో ఉపాధ్యాయులు స్పాట్ అంటేనే జంకుతున్నారు. ఏడాది పొడవునా కష్టపడి చదివి పరీక్ష రాసిన విద్యార్థులకు కొంత మంది గురువులు మూల్యాంకనంలో చేసే తప్పిదాలతో నష్టం వాటిల్లుతుంది. పరీక్షలు బాగా రాసినా మార్కులు తగ్గడం, ఫెయిల్ కావడం వంటి ఘటనలు గతంలో వెలుగుచూశాయి. విద్యార్థులు తమకేన్ని మార్కులు వచ్చాయో, చేసిన తప్పిదాలేంటో తెలుసుకునేందుకు ఎస్సెస్సీ బోర్డు జవాబు జిరాక్స్ పత్రాలు అందజేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో తప్పులు దిద్దినట్లు నిర్ధారణ అయితే విద్యార్థి నేరుగా కోర్టుకు వెళ్లవచ్చు. స్పాట్ వాల్యుయేషన్‌లో ఉపాధ్యాయులు తప్పిదాలకు పాల్పడితే నోటీసులు జారీ చేయడం, ఎక్కువ తప్పిదాలకు పాల్పడితే జరిమానా విధించడం, అవసరమైతే వారిని శాశ్వతంగా మూల్యాంకనం నుంచి తప్పించడం లాంటి నిర్ణయాలు కూడా తీసుకునే అధికారం ఉంది. దీంతో పలువురు ఉపాధ్యాయులు స్పాట్ వాల్యుయేషన్‌కు వెళ్లకుండా ఉండటమే మంచిదనే నిర్ణయానికి వస్తున్నారు.

## మంత్రి కొండా సురేఖ పై కోర్టుకు వెళ్తా : కేటీఆర్

### ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై స్పందించిన కేటీఆర్

### అబద్ధపు ఆరోపణలు ఎదుర్కొంటానంటూ వాఖ్యలు



హైదరాబాద్, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతోనే తమ ఫోన్‌లను ట్యాపింగ్ చేశారంటూ ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో సంచలనం రేపుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ వార్తలపై కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ నేతలు, మంత్రిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అవసరమైతే కోర్టుకు వెళ్తానంటూ హెచ్చరించారు. నాపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేసిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు, మంత్రి కొండా సురేఖ పై కోర్టుకు వెళ్తా న్యాయపరంగా నాపై చేస్తున్న అబద్ధపు ఆరోపణలు ఎదుర్కొంటా అని తెలిపారు. నిరాధారమైన, మతిలేని ఆరోపణలు చేసిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు మంత్రి కొండా సురేఖ, కేకే మహేందర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లీగల్ నోటీసులు పరువు నష్టం దావాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాస్తవాలను సరి చూసుకోకుండా ఇలాంటి వార్తలను ప్రచురించే మీడియా సంస్థలకు కూడా లీగల్ నోటీసులు పంపిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. పంట నష్టపోయి రాష్ట్రంలో 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని జిల్లాల పర్యటనలో భాగంగా కేసీఆర్ అన్నారు. ఆ చనిపోయిన రైతుల వివరాలు కేసీఆర్ ప్రభుత్వానికి పంపించాలి. చనిపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం రేవంత్ ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ అన్నట్లు రైతుల ఆత్మహత్యలు నిజమైతే ఎన్నిక్షన్ కోడ్ అయిపోగానే నష్ట పరిహారం ఇస్తామని స్పష్టం చేశారు. ఇటీవల సూర్యాపేటలో కేసీఆర్ మాట్లాతుండగా మైక్ కట్ కావడంపైన సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. సూర్యాపేటలో కేసీఆర్ మీడియాతో మాట్లాడుతుండగా మైక్ ఆగిపోవడానికి కారణం జనరేటరేనని చెప్పారు. ఆ రోజు సూర్యాపేట డివిజన్‌లో 30 సెకన్లు కూడా కరెంట్ కట్ కాలేదని.. కానీ కరెంట్ పోయిందని కేసీఆర్ సిగ్గులేకుండా చెప్పారని ఫైర్ అయ్యారు. కాగా, సాగు నీరు లేక ఎండిపోయిన పంట పొలాలను ఇటీవల కేసీఆర్ పరిశీలించిన విషయం తెలిసిందే. జనగాం, సూర్యాపేటలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పంట నష్ట పోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని కాంగ్రెస్ సర్కార్‌పై కేసీఆర్ ఫైర్ అయ్యారు. దీంతో తాజాగా కేసీఆర్ వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన మందకృష్ణ మాదిగ

హైదరాబాద్, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలను ప్రోత్సహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నిప్పులు చెరిగారు. సిగ్గు లేని కడియం శ్రీహరిని కాంగ్రెస్ పార్టీలోకి ఎలా తీసుకుంటావ్ అని రేవంత్‌ను మందకృష్ణ నిలదీశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మందకృష్ణ మాట్లాడారు. పొన్నాల లక్ష్మయ్య పార్టీ మారుతుంటే 75 ఏండ్ల వయసులో పార్టీ మారడం ఏంటి.. ఆయన సిగ్గులేనోడు అని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మందకృష్ణ గుర్తు చేశారు. మరి ఇప్పుడు అదే 75 ఏండ్ల కడియం శ్రీహరి పార్టీలోకి వస్తుంటే రేవంత్ రెడ్డి ఆ సిగ్గులేనోడిని ఎలా పక్కన కూర్చోబెట్టుకున్నాడు.. ఎలా పార్టీలోకి తీసుకున్నాడు.. అని మందకృష్ణ ప్రశ్నించారు. ఇక బీఆర్ఎస్ కడియం శ్రీహరికి అన్ని పదవులు ఇచ్చింది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీతో పాటు చివరకు డిప్యూటీ సీఎంను కూడా చేసింది బీఆర్ఎస్ పార్టీ. కానీ కాంగ్రెస్ పార్టీ పొన్నాల లక్ష్మయ్యను డిప్యూటీ సీఎం కూడా చేయలేదు. కానీ కడియం శ్రీహరికి బీఆర్ఎస్ పార్టీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని మందకృష్ణ తెలిపారు.

## హీరోయిన్ల ఫోన్లను ట్యాపింగ్ చేయాల్సిన అవసరం ఏముంది

### మాజీ డీసీపీపై డీజీపీకి క్యాసినో కింగ్ చికోటి ప్రవీణ్ ఫిర్యాదు

హైదరాబాద్, ఏప్రిల్ 02 (తీన్మార్ న్యూస్): మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై డీజీపీకి క్యాసినో కింగ్ చికోటి ప్రవీణ్ ఫిర్యాదు చేశారు. రాధాకిషన్ రావు బీఆర్ఎస్ అండతో రెచ్చిపోయి అనేక అరాచకాలు చేశారని అన్నారు. సినిమా హీరోయిన్ల ఫోన్లను ట్యాపింగ్ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గజ్వేల్లో శివాజీ విగ్రహం విషయంలో గొడవ జరిగిన సమయంలో తాను అక్కడకు వెళ్లానని, తనకు కాల్ చేసి పీడీ యాక్టులు పెడతానని బెదిరించారని చెప్పారు. తన ఫోన్ కూడా ట్యాపింగ్ చేసి తన కదలికలను కనిపెట్టారని అన్నారు. తాను అమ్మవారి గుడికి వెళ్తే తన అనుచరుల దగ్గర గన్స్ ఉన్నాయంటూ తనపై రాధాకిషన్ రావు అక్రమ కేసులు పెట్టించారని తెలిపారు. తన ఫామ్ హౌస్ పై దాడులు చేసి మాదక ద్రవ్యాల కేసులు పెడుతా అని బెదిరించారని చికోటి ప్రవీణ్ చెప్పారు. రాధాకిషన్ రావుకు వందల కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. రాధాకిషన్ రావు ఆస్తులపై ఈడీ, సీబీఐ విచారణ చేయించాలని అన్నారు. రాధాకిషన్ రావు తీరుపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని డీజీపీ హామీ ఇచ్చారని తెలిపారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# 'కచ్చతీవు'లో ఓట్ల వేట

ఎప్పటికెయ్యది ప్రస్తుతమో అప్పటికా అంశాలను లేవనెత్తి పబ్బం గడుపుకోవడంలో నాలుగాకులు ఎక్కువే చదివిన కేంద్రంలోని పెద్దలు తమ అమ్ములపొదిలోంచి తాజాగా మరో అస్త్రాన్ని వెలికితీశారు. అదే.. కచ్చతీవు! ఫలితంగా ఎన్నికల సమయాన ఈ వివాదం అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య చినికి చినికి గాలివానగా మారుతోంది. కచ్చతీవు ఇప్పటికిప్పుడు వెలుగు చూసిన అంశమేమీ కాదు. తమిళనాట ఎన్నో ఏళ్లుగా నలుగుతున్నదే. విపక్షాలను కూడగట్టి, కూటమిగా ఏర్పరచి ఎన్నికల సన్నాహానికి సిద్ధమవుతున్న కాంగ్రెస్ మెడలు వంచేందుకు కచ్చతీవు కలసి వస్తుందని బిజెపి భావించింది కాబట్టే ఇప్పుడది ముఖ్యాంశంగా మారింది. తమిళనాట డిఎంకె, అన్నాడిఎంకె పార్టీలకు పలు దఫాలుగా కచ్చతీవు ఎన్నికల అస్త్రంగా ఉపయోగపడిన మాట వాస్తవం. అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత ప్రధాని నరేంద్ర మోడీతో 2016లో భేటీ అయిన సందర్భంగా కచ్చతీవు అంశాన్ని ప్రస్తావించారు. తమిళనాడు– శ్రీలంక జాలరుల మధ్య తరచూ ఘర్షణలకు ఆలవాలంగా మారిన కచ్చతీవు వివాదాన్ని పరిష్కరించవలసిందిగా కోరారు. అయినా,

గత పదేళ్లుగా ఈ అంశాన్ని పట్టించుకోని ప్రధాని.. ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో హఠాత్తుగా కచ్చతీవు అంశాన్ని తెరపైకి తీసుకురావడం ఆశ్చర్యకరం. తమిళనాడుకు చెందిన బిజెపి నాయకుడు అన్నామలై ఇటీవల ఆర్‌టిఐ ద్వారా కచ్చతీవుపై సమాచారం సేకరించడంతో దానిని ప్రధాని ఎన్నికల అస్త్రంగా మలచుకోవాలని నిర్ణయించుకున్నట్లుగా కనబడుతోంది. ఇండియా –శ్రీలంక దేశాలను వేరు చేస్తున్న పాక్ జలసంధిలో ఉన్న అతి చిన్న దీవి కచ్చతీవు. దీని విస్తీర్ణం కేవలం 285 ఎకరాలు. 1.6 కిలోమీటర్ల పొడవు, 300 మీటర్ల వెడల్పు కలిగిన ఈ దీవిలో ఉన్నది ఒకే ఒక్క చర్చి. అగ్నిపర్వతం బద్దలు కావడంతో ఏర్పడిన ఈ భూభాగం జనావాస రహితం.

ఒకప్పుడు జాఫ్నా రాజ్యంలో భాగంగా ఉన్న కచ్చతీవు ఆ తర్వాత రామనాడ్ పాలకుల అధీనంలోకి వచ్చింది. బ్రిటిష్ వారు ఈ దీవిని తమ నావికా దళాలకు తుపాకీ శిక్షణ ఇచ్చేందుకు ఉపయోగించుకునేవారు. 1974లో అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ, శ్రీలంక ప్రధాని సిరిమావో బండారు నాయకే మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా కచ్చతీవు శ్రీలంక అధీనమైంది. 'కచ్చతీవును కాంగ్రెస్ ఎలా నిర్లక్ష్యంగా వదిలేసిందో తెలియచెప్పే కొత్త వాస్తవాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి' అని ప్రధాని వ్యాఖ్యానించినా, కచ్చతీవు అప్పగింత రాజ్యాంగ వ్యతిరేకమంటూ జయలలిత 2008లోనే సుప్రీం కోర్టులో కేసు వేశారన్న విషయం గమనార్హం. ప్రధాని వ్యాఖ్యలకు కాంగ్రెస్ సైతం దీటుగా జవాబిస్తోంది. ఈ దీవిని వెనక్కి తీసుకోవడంలో గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలేమిటని నిలదీస్తోంది. జయలలితతో సహా పలువురు కేసులు వేసిన నేపథ్యంలో 2013లో అప్పటి కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వివరణ ఇస్తూ కచ్చతీవును వెనక్కు తీసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. భారత దేశానికి చెందిన ఏ భూభాగమూ శ్రీలంక అధీనంలో లేనందున కచ్చతీవును స్వాధీనం చేసుకోవాలన్న ప్రశ్న ఉత్పన్నం కాదని పేర్కొంది. ఇదే కేసులో కేంద్రం తరపున అటార్నీ జనరల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ, 'కచ్చతీవును వెనక్కి తీసుకోవాలంటే యుద్ధం చేయడమొక్కటే దారి' అని వ్యాఖ్యానించడం గమనార్హం. వైశాల్యాన్ని బట్టి కచ్చతీవును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం గానీ, సైనిక స్థావరం ఏర్పాటు చేయడంగానీ సాధ్యం కాదు. ఒకవేళ సాధ్యమే అయితే, శ్రీలంక ఇప్పటివరకూ ఆ దీవిని ఎందుకూ కొరగానిదిగా వదిలేసి ఉండేది కాదు.

కచ్చతీవు సమీపాన అపారమైన మత్స్య సంపద ఉన్న కారణంగా తెలిసీ తెలియక శ్రీలంక జలాల్లోకి ప్రవేశిస్తున్న తమిళ జాలర్లను లంక నావికా దళం అరెస్టు చేస్తోంది. వారి విలువైన పడవలను, వలలను ధ్వంసం చేస్తోంది. కొన్ని సందర్భాల్లో కాల్పులు జరిపి అమాయక జాలర్ల ప్రాణాలను పొట్టనబెట్టుకుంటోంది.

ఏటా కచ్చతీవులోని సెయింట్ ఆంథొని చర్చిలో జరిగే వేడుకలకు మాత్రమే భారత జాలర్లకు అనుమతి ఉందని వాదిస్తున్న శ్రీలంక ప్రభుత్వం, చేపల వేటపై ఉక్కుపాదం మోపుతోంది. దశాబ్దాల తరబడి భారత జాలర్లపై లంక నావికాదళం జరుపుతున్న దురాగతాలకు ముకుతాడు వేసేందుకు పటిష్ఠమైన చర్యలు చేపట్టవలసిన ప్రభుత్వాలకు ఎన్నికల సమయంలో మాత్రమే కచ్చతీవు గుర్తుకు రావడం విచారకరం. భారత ప్రభుత్వం తలచుకుంటే, మన జాలర్ల వైపు కన్నెత్తి చూడకుండా శ్రీలంకను కట్టడి చేయడం అంత కష్టమేమీ కాదు. అందుకు కావలసింది కాస్త చిత్తశుద్ధి, మరికాస్త నిబద్ధత మాత్రమే!

# బహుజన వీరుడు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి ఘనంగా నివాళులు

**- భువనగిరి కోటపై పరిటాల రవి కుమార్ గౌడ్ అధ్వర్యంలో కార్యక్రమం**

**- హాజరైన గౌడ సంఘాల జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్**

**- సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర క్రమ శిక్షణా చర్యల కమిటీ చైర్మన్ బత్తుల గణేష్ గౌడ్**







భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి 314 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. భువనగిరి జిల్లా కేంద్రంలో గల కోట పై గల పాపన్న గౌడ్ విగ్రహానికి సర్దార్ పాపన్న సేనా జాతీయ యువజన అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గౌడ సంఘాల జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్, సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర క్రమ శిక్షణా చర్యల కమిటీ చైర్మన్ బత్తుల గణేష్ గౌడ్ లు హాజరై నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజమైన స్నేహానికి ప్రతిరూపం, మతసామరస్యానికి ప్రతీకైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి యువతకి ఆదర్శంగా తీసుకుని, బహుజన రాజ్యాన్ని స్థాపించాలనీ అన్నారు. జనగాం జిల్లా కిలాషాపూర్ నుండి భువనగిరి కోటను స్వాధీనం చేసుకుని, పరిపాలన సాగిస్తూ, గోల్కొండ కోటపై దండయాత్ర చేసి విజయం సాధించి కోటపై బహుజన రాజ్య జెండాను ఎగరవేశారని వారు అన్నారు. గత పాలకులు సర్వాయి పాపన్న చరిత్రను కనుమరుగు చేశారని, ఆ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడానికి నేటి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో భువనగిరి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ దేవరకొండ సత్యనారాయణ, సామాజిక ఉద్యమ నాయుకులు కొడారి వెంకటేష్, బాశపాక మధు, స్వామి, నేతాజీ, గణేష్, వినోద్, సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు వంగర వెంకన్న, తీగల రామన్న గౌడ్, ప్రజా సంఘాల నాయకులు ఎర్ర శివరాజు, గోపరాజు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా గాండ్ల నర్సింగ్ రావు





**- ఎస్టి మోర్చా అధ్యక్షులుగా రమేష్ నాయక్ నియామకం**

రాజాపేట, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): రాజపేట మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా గాండ్ల నర్సింగరావు ను, మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా గోగులోతు రమేష్ నాయక్ ను నియమిస్తూ మంగళవారం మండల శాఖ అధ్యక్షులు దాచేపల్లి రాజు నియామక పత్రాలు అందజేశారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా శీలం పాపిరెడ్డి, మాయకోటి రాజు, మహేశ్వరం గణేష్, షాపురం శ్రీశైలం, బొంగోని నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా గవ్వల సిద్దేశ్వర్, గాండ్ల నర్సింగరావు, గుజ్జ రాంచందర్, సహాయ కార్యదర్శిగా బోనాల కరుణాకర్, రంగ నరేష్, సాదన బోయిన శంకర్, కొత్తపల్లి ప్రసాద్, చింతల కిష్టయ్య, ఉప్పరి మల్లేశం, బర్మ శ్రీశైలం లను నియమిస్తున్నట్లు దాచేపల్లి రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారిని మండల బిజెపి నాయకులు సన్మానించారు.

# అగ్నిప్రమాదం దురదృష్టకరం...

**- రిపోర్టు ఆధారంగా చర్యలు చేపడతాం**

**- గన్ని బ్యాగుల ఇబ్బందులేకుండా చూస్తం**

**- ఇతర జిల్లాల నుంచి తెప్పించి రైతులకు అందజేస్తాం**

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



పెబ్బేరు, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ గోదాంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదం పై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారు తీవ్ర స్థాయిలో స్పందించారు. ప్రమాదం జరిగిందని విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ తో సహా సంబంధిత అధికారులు అందరినీ అప్రమత్తం చేశారు. మంగళవారం ఉదయం ఆయన మార్కెట్ యార్డును సందర్శించి పరిశీలించారు. మార్కెట్ యార్డులో దగ్ధమైన గన్ని బ్యాగులను.వరి ధాన్యం బస్తాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదం ఆకస్మికంగా సంభవించిందా ఎవరైనా కావాలని చేశారా అనే దానిపై పూర్తి విచారణ చేస్తున్నామని విచారణలో కారణాలు వెల్లడైన తర్వాత కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రస్తుతం జరిగే వరి ధాన్యం కొనుగోలు లలో రైతులకు గన్ని బ్యాగుల విషయంలో ఎలాంటి ఆందోళన వద్దని ఉన్నతాధికారులతో మాట్లాడి గన్ని బ్యాగులను ఏర్పాటు చేస్తామని ఆయన సూచించారు. ఇప్పటికే పూర్తిస్థాయిలో తగు చర్యలు చేపట్టామని ఇంకా గోదాంలో మంటలు చెలరేగుతున్నాయని మంటలు పూర్తిగా అదుపులోకి తీసుకునేందుకు నిరంతరాయంగా చర్యలు చేపట్టామన్నారు. గోదాంలో ఉన్న దాన్ని బస్తాలను లారీలలో మరో చోటికి తరలిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రైతులు ఎలాంటి అధైర్యపడవలసిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు అక్కమ్మ, అశ్విని సత్యనారాయణ, భాను ప్రకాష్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, సురేందర్ గౌడ్, వెంకటేష్, గంధం రాజశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బోయ సాయిలు పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు




ఆత్మకూర్, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలంలోని సంజీవనగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బోయ సాయిలు అనారోగ్య కారణంగా మంగళవారం రోజు మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు చికెన్ వెంకటన్న, కొండన్న, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**- నివాళులర్పించిన టేక్మాల్ మండల గౌడ సంఘం సభ్యులు**




టేక్మాల్, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా టేక్మాల్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భూమా గౌడ్ మాట్లాడుతూ కుతుబ్ షాహిద్ లను, మొగల్ చక్రవర్తులను ఎదిరించిన తొలి తెలుగు జాతీయ విప్లవ వీరుడు మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే కన్నా ముందే అగ్రకుల, అగ్రవర్ణాల ఆధిపత్య దోపిడీ పీడన లను ఎదిరించిన శూరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. మరియు నాగులపల్లి శివ గౌడ్ మాట్లాడుతూ రాజులకు, చక్రవర్తులకు దీటుగా సామాన్యుడు తలుచుకుంటే రాజ్యాధికారం చేపట్టగలడనే విశ్వాసాన్ని మూడున్నర శతాబ్దాలకే పూర్వమే నిరూపించిన విజ్ఞుడు ఘనత మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కె సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో భూమా గౌడ్, శివ గౌడ్, మనోహర్ గౌడ్, సత్య గౌడ్, రాజేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, నాగేష్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేందర్ గౌడ్, మురళి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం




**కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి**

జవహర్ నగర్, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలైనా అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన భవంతులను అడ్డంగా కూల్చివేస్తామని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి హెచ్చరించారు. కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ అధ్వర్యంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ టీంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాజ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని, ఎంతటి వారివైనా ఎదుర్కొంటామని అట్టి అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తామని అన్నారు. ఇంటి నిర్మాణాదారులు అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎఫ్వో రంజిత్ కుమార్ రెడ్డి, ఎస్సై అనిల్ కుమార్ యాదవ్, జూనియర్ అసిస్టెంట్ పాండు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సీఈవో జగదీశ్వర్ రెడ్డి




వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పెద్దమందడి మండల పరిధిలోని పామిరెడ్డి పల్లి శివారులో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధికారి సీఈవో జగదీశ్వర్ రెడ్డి ప్రారంభించారు. కనీసం మద్దతు ధర క్వింటాలుకు (ఏ) గ్రేడ్ 2203/రూపాయలు. (బి) గ్రేడ్ ధర 2183 రూపాయలు ప్రభుత్వం కల్పించిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సీఈవో జగదీశ్వర్ రెడ్డి అన్నారు. రైతులు తీసుకురావాల్సిన డాక్యుమెంట్లు పట్టా పాస్ బుక్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్, ఏఈవో ధ్రువీకరణ పత్రం అందజేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హోరా హోరీగా కుస్తీ పోటీలు

- కొనసాగుతున్న దుర్గమ్మ పోచమ్మ జాతర ఉత్సవాలు
- మహారాష్ట్ర, కర్నాటక నుండి మల్లయోదులు
- తిలకించేందుకు అధిక సంఖ్యలో ప్రజలు





టేక్మాల్, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): టేక్మాల్ మండల కేంద్రంలో దుర్గమ్మ పోచమ్మ ఉత్సవాల భాగంగ హోరాహోరీగా కొనసాగిన కుస్తీ పోటీల్లో మహారాష్ట్ర లోని లాతూర్ జిల్లా ఉద్గీర్ కు చెందిన అభిజిత్ విజేతగా నిలిచాడు. ఈ పోటీల్లో తెలంగాణ జిల్లాల నుండి మల్లయోదులు లతో పాటు కర్ణాటక మహారాష్ట్రకు చెందిన మల్లయోదులు పాల్గొన్నారు. కొబ్బరి కాయ కుస్తీ మొదలు కొని వెండి కడియం వరకు హోరాహోరీగా సాగిన పోటీల్లో ఉద్గీర్ కు చెందిన అభిజిత్ విజేతగా నిలువగా ఆలయ కమిటీ అధ్వర్యంలో శాలువాతో సన్మానించి 8 తులాల వెండి కడియాన్ని అందజేశారు. ఈ పోటీలకు స్థానిక ఎస్సై మురళి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. పోటీల అనంతరం దుర్గమ్మ పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, మాజీ సర్పంచ్ పాపయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుమ్మరి ధనంజయ, వీరప్ప, సాగర్, కిశోర్, రాములు, సిద్దయ్య, రాజేష్ గౌడ్, శివ గౌడ్, కిష్టయ్య, భాస్కర్, తదితరులు ఉన్నారు.

# వడ దెబ్బ తగలకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలి

- అన్ని వైద్య శాలల్లో మందులు, వైద్యాధికారులు అందుబాటులో ఉండాలి
- వ్యాధిగ్రస్తులకు మెరుగైన సేవలందాలి
- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



గరిడేపల్లి, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): జిల్లాలో ఎండ తీవ్రత రోజు రోజుకు ఎక్కువగా ఉంటున్నందున వడ దెబ్బ తగలకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ఆత్మకూరు పి.హెచ్.సి ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్నందున వచ్చే వ్యాధిగ్రస్తులకు మెరుగసిన వైద్య సేవలందాలని అలాగే పి.హెచ్.సి. పరిధిలో గల గ్రామ ప్రజలకు వడ దెబ్బ తగలకుండా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. పి.హెచ్.సి లలో ఓ.పి పెరగాలని అలాగే మందుల కొరత లేకుండా చూడాలని, వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎక్కువగా వైద్యులు టెలికాన్ఫరెన్స్ నిర్వహించుకోవలని అలాగే వైద్య శాలలకు వడదెబ్బ కేసులు వస్తే మెరుగైన వైద్యం అందాలని సూచించారు. జిల్లాలో ఇటీవల జరిగిన పది, ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలందించిన వారిని అభినందించారు. మండలంలోని పి.హెచి.సి, ముఖ్యమైన ప్రాంతాల్లో మహిళా సంఘాలతో కలసి వేసవిలో వచ్చే వ్యాధులు, వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యానంగా వృద్ధులు, పిల్లలు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా చూడాలని అన్నారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కూడా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. వడదెబ్బ తో ఏ ఒక్కరు కూడా చనిపోకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ కోటా చలం తో కలసి వడదెబ్బ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, అత్యవసర సేవల పై అవగాహన కల్పించారు. తదుపరి మెడిసిన్ స్టోర్, ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం




నేరేడుచర్ల, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు కల్లూరు ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియ్యాల వెంకట నరసయ్య అధ్యక్షతన నేరేడుచర్ల క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి విద్యార్థులకు పుస్తకం చదువు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బివెంకట నరసయ్య, క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు చదువు ద్వారా అవగాహనను ఆలోచనను జ్ఞాపకశక్తిని పొందుతారని తెలియజేశారు. చదువు ద్వారా సాధించలేనిది ఈ ప్రపంచంలో ఏదీ లేదని చదువు ద్వారా ఏదైనా సాధించవచ్చునని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి క్లాస్ నుండి పుస్తక పఠనం స్పష్టంగా చదివిన ఆరుగురు విద్యార్థులకు క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడులను అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు గోనే రామారావు, పసుపులేటి వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో 314వ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



ఆత్మకూర్, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండల కేంద్రంలో ఆత్మకూరు అమరచింత ఉమ్మడి మండలాల గౌడ సంఘ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘ అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశలను కొనసాగిద్దామని సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ ఔరంగ జేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూయించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి, దొరల అరాచకాలను, మొగలాయి దౌర్జన్యాలను, ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు, శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావునికి ఘన నివాళులు అర్పిస్తున్నా మని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షులు ఎంతిరుపతయ్య గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ గౌడ్, సెక్రటరీ వెంకటేశ్వర్ గౌడ్, కోశాధికారి నర్సింహులు గౌడ్, గౌడ సంఘ నాయకులు లచ్చ గౌడ్, శ్రీనివాసులు గౌడ్, లక్ష్మణ్ గౌడ్, నరేందర్, మల్లేష్ గౌడ్,నరసింహులు గౌడ్, తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు మూడు ఎంపీ సీట్లు కేటాయించాలి



రాజాపేట, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు దామాషా ప్రకారం మూడు ఎంపీ సీట్లు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కూరెళ్ల రమేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడిపాపయ్య మాదిగ ఆదేశానుసారం మంగళవారం రాజాపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దుబ్బాషి శ్రీను మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం మాదిగలకు అన్ని పార్టీలు మూడు ఎంపీ టికెట్లు కేటాయించాలని, లేనిచో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలను అగౌరవపరిచిన పార్టీలను ఎండగట్టుతామని తెలిపారు. అందులో భాగంగా భువనగిరి పార్లమెంట్ స్థాయి భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు మాదిగ, వైస్ ప్రెసిడెంట్ సంగి స్వామి మాదిగ, కాలకుంట్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పెరుమాండ్ల కిషన్ మాదిగ, బైరపాక స్వామి మాదిగ, కొలిపాక యాదయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# 1000 బీడీలకు 400 రూపాయలకు కూలి ఇవ్వాలి






- బీడీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్

ఆత్మకూర్, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): బీడీ కార్మిక వేతన ఒప్పందం గత మార్చ్ 31వ తేదీతో ముగిసినందున నూతన వేతన ఒప్పందం అమలు గురించి మంగళవారం రోజు బీడీ కార్మిక యాజమాన్యాలకు ఐఎన్టియుసి సంఘం తరపున డిమాండ్లతో కూడిన నోటీసును ఇవ్వడం జరిగింది పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా 1000 బీడీలకు 400 రూపాయలు కూలి ఇవ్వాలని అదేవిధంగా కార్మికుల చనిపోతే 10,000 రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని జరిమానాల విధానం ఎత్తివేయాలని ప్రతి మండల కేంద్రంలో బీడీ కార్మికుల ఆసుపత్రి సౌకర్యం కల్పించాలని కార్మికులకు నెలలో 20 రోజుల పరిధిలో కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బీడీ కార్మిక యాజమాన్యానికి ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు ఎస్ దాసు పోసిరి విష్ణు, పెద్ద బాలరాజు, జయరాజు, సవరణ ఆటో రాములు, సామేలు, రాములు, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



రాజపేట, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ శివాజీ అన్నారు. గోల్కొండ కోటపై శ్రామికుల జెండా ఎగురవేసేందుకు ప్రతిన పూనిన ధైర్యశాలి సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. తొలి తెలుగు బహుజన చక్రవర్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని, కులవృత్తులను ఏకం చేసి ఆయన పోరాటం చేశారని ఆయన పోరాట సేవలను భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు. మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి బత్తిని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమగాని గోపాల్ గౌడ్, కేజీకేఎస్ రాష్ట్ర సభ్యుడు మహేందర్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు అశోక్ గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జూకంటి ప్రవీణ్, గోపగాని యాదగిరి గౌడ్, ఐలమ్మ, రాష్ట్ర కన్వీనర్ తిరుమలేష్, జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల అధ్యక్షుడు బొంగోనీ ఉప్పలయ్య గౌడ్, రాజపేట దూది వెంకటాపురం సంధిల రామచంద్ర గౌడ్, పురుషోత్తం గౌడ్, వెంకటేష్ గౌడ్, కొక్కొండ సిద్దులు గౌడ్, దూసరి అంజయ్య గౌడ్, నరిశెట్టి కనకయ్య, బత్తిని బలరాం గౌడ్, గోలన స్వామి, తదితరులు ఉన్నారు.

# అడ్మిషన్ల కోసం ఉపాధ్యాయులను ఇల్లిల్లూ తిప్పుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- కాంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): విద్యార్థులకు విద్యను అందించడం కన్నా వ్యాపారమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ కోరారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్ల కోసం ఉపాధ్యాయులను ఇల్లిల్లూ తిప్పుతూ, ఉపాధ్యాయ వృత్తిని అగౌరవ పరుస్తున్నారు. ఉపాధ్యాయులకు అడ్మిషన్ల టార్గెట్ పెట్టి, జీతాలు ఇవ్వమని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని. ప్రైవేట్ పాఠశాలల్లో 80 శాతానికి పైగా మహిళా ఉపాధ్యాయులు పని చేస్తున్నారని వారి బాధలు వర్ణనాతీతం. వసంత పంచమి నాడు మొదలైన ఈ అడ్మిషన్ల వేట జూన్ వరకు కొనసాగుతోంది. మండుటెండలో రోడ్ల వెంట ఇల్లిల్లూ తిరిగి విద్యార్థులను వారి పాఠశాలలో అడ్మిషన్ చేయించే బాధ్యత మీదే అంటూ యాజమాన్యాలు హుకుం జారీ చేస్తున్నారు. చేయకపోతే ఉద్యోగం ఉండదు, ఇంక్రిమెంట్లు ఉండవు, జీతాలు ఇవ్వమనీ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ ప్రచారంలో ఉపాధ్యాయులు ఎన్నో అవమానాలకు గురౌతున్నారు. వడదెబ్బ తగిలి నందిగామ చెందిన ఓ ప్రవేట్ ఉపాధ్యాయుని స్వరూప రాణి (40) వయస్సు మృతి చెందిన సంఘటన చాలా భాదాకరం. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులను నేడు రోడ్ల వెంబడి, ఇల్లిల్లూ తిప్పుతూ మార్కెటింగ్ ఏజెంట్ల లాగా తయారు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని తమ దృష్టి కి వచ్చిందని యాజమాన్యాలు ఇప్పటికైనా యాజమాన్యాలు ఇలాంటి ప్రచారాలను చేయకుండా ఉపాధ్యాయులను, ఉపాధ్యాయ వృత్తిని గౌరవించే విధంగా మెలగాలనీ కోరుకుంటున్నాం. లేని యెడల అలాంటి యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వాని కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం తెలిపారు. భవిష్యత్ తరాలకు విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పే ఉపాధ్యాయులను కాపాడుకునే భాద్యత అందరి పై ఉంది. దేశ భవిష్యత్ తరగతి లో ప్రారంభం మవుతున్నది. పూర్వం గురుకుల విద్యా వ్యవస్థ లో ఉపాధ్యాయులు అంటే చాలా గౌరవం సమాజం లో ఉండేది. ఉపాధ్యాయ వృత్తి లో ఇప్పటికి ఆత్మ అభిమానం తో వస్తున్నారు వారిని గౌరవించి ఉన్నత విద్యకోసం అండగా ఉండాలని తెలిపారు.

# బహుజన విప్లవ వీరుడు సర్వాయి సర్దార్ పాపన్న

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



పెబ్బేరు, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): మొగల్ పాలకుల పెత్తనానికి, పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజనులను తమ నాయకత్వంలో ఏకం చేసి రాజ్యాధికార పోరాటాన్ని కొనసాగించిన దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరలు, భూస్వాములను ఎదుర్కోవడానికి మొదటగా తన సొంత ధనాన్ని ఖర్చు పెట్టి ఆయుధాల్ని సమకూర్చడానికి అనగారిన కులాలను ఐక్యం చేసి సైనికులుగా మలుచుకున్నాడు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నాయకత్వంలో దళిత బహుజనులు ఐక్యంగా నిలిచి భూస్వాముల మీద పోరాటం చేసి విజయం సాధించారని ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, కౌన్సిలర్లు జయసుధ మధు గౌడ్, లక్ష్మీ రవి యాదవ్, చీర్ల సత్యం, సాగర్, విభూది నారాయణ, వెంకటేష్, పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్, సత్య శీలా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి వేడుకలు

తుర్కపల్లి, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని చౌరస్తాలో బహుజన విప్లవ వీరుడు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314 వర్ధంతి కార్యక్రమాన్ని కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్, మరియు గౌడ సంఘం జిల్లా నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ బహుజనుల ను ఏకం చేసి గోల్కొండ కోటతో పాటు మరో 32 కోటలను జయించిన బహుజన విప్లవ వీరుడని బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన దీరుడని కొని యాడారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి టౌన్ ప్రెసిడెంట్ కొక్కొండ నర్సింలు గౌడ్, దొంకేన కిష్టయ్య గౌడ్, కొక్కొండ లక్ష్మి నారాయణ గౌడ్, పాముల కిష్టయ్య గౌడ్, పాముల నర్సింలు గౌడ్,



పాముల రాజు గౌడ్, పల్లె నరేష్ గౌడ్, కూరెళ్ళ రాజాలు గౌడ్, తాటికొండ నాగరాజు గౌడ్, కట్కురి గణేష్, దోంకెన వంశీ గౌడ్, కొక్కొండ పోచయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ బాధితులకు అందుబాటులోకి మెరుగైన సేవలు



**- సైబర్ వారియర్స్ కు ఫోన్లు, సిమ్ కార్డులు**

**- అందజేసిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఐపిఎస్**

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రక్షిత కె మూర్తి ఐపీఎస్ సైబర్ నేరాల కట్టడికి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ నేరాల పట్ల ప్రత్యేక శిక్షణను పొంది సైబర్ వారియర్స్ గా నియమింపబడిన సిబ్బందికి ఫోన్లు మరియు సిమ్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్కు ఒక్కో సైబర్ వారియర్ చొప్పున 16 మందిని నియమించడం జరిగిందని తెలియజేశారు.

సైబర్ వారియర్స్ గా శిక్షణ పొంది పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ ఉంటుందని తెలియజేసారు. సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే 1930 కి కాల్ చేయడం గానీ, ఎన్సిఆర్పి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం గానీ చేయాలన్నారు. బాధితులు ఫిర్యాదులను నమోదు చేసుకుంటేనే గుర్తించడం సులువవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకే సైబర్ వారియర్స్ ను పోలీస్ శాఖ తరపున ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించడం జరిగిందని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడిన ఫిర్యాదు చేసిన బాధితుడికి సంబంధిత పోలీస్ స్టేషన్లో నియమింపబడిన సైబర్ వారియర్ ద్వారా తమ అప్లికేషన్ స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని తెలియజేసారు. కావున జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ క్రైమ్స్ ఇన్చార్జి డీఎస్పీ రత్నం, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీను, మరియు సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను ఓడిస్తాం

**- ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గనిపాక ప్రదీప్**

వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): మాదిగ చైతన్య యాత్ర లో బాగంగా వరంగల్ జిల్లా ఖిల్లా వరంగల్ మండలం లో మాదిగ హక్కుల దండోరా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గని పాక ప్రదీప్ మాదిగ అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో లో అభివాదం చేస్తున్న ఎమ్ హెచ్ డి నాయకులు కార్యకర్త లు ఈ సమావేశం లో ప్రదీప్ మాట్లాడుతూ ఎంపి టికెట్స్ కేటాయించకుండా కాంగ్రెస్ మాదిగల ను అవమానిస్తుంది కాబట్టి కాంగ్రెస్ కు ఎంపి ఎన్నికల్లో మాదిగలు ఓటు తో బుద్ధి చెప్పాలని మాదిగ ల శత్రువు కడియం శ్రీహరి కూతురు కావ్యను ఓడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు కొంగరి శంకర్, ప్రవీణ్ మరియు ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు మైధం అశోకుడు, అరుణ్, జన్నూ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

రామన్నపేట, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): మండలంలోని కక్కిరేణి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి కార్యక్రమాన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొని మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ సమకాలికులుగా అనాటి నిరంకుశ రాజరికపు పాలకులకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలో సుమారు 32 కోటలను జయించి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్నీ అందించిన భారతదేశపు తొలి గొప్ప బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, రవి అస్తమించని ప్రపంచాన్ని పాలించిన అప్పటి బ్రిటీష్ ప్రభుత్వంచే గొప్పగా కీర్తించబడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర, విగ్రహం లండన్ లో ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ లో భద్రపరచి గౌరవించబడు తున్నదనీ గుర్తు చేశారు. పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండాల మల్లేష్,



ఈదులకంటి గణేష్, చింతల నరేందర్, కన్నెబోయిన యాదయ్య, మల్లేష్, వేముల సుధాకర్, శివరాం, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలు అంబలి కేంద్రాలు కరువయ్యాయి

**- ప్రజలకు దాహాన్ని తీర్చలేక పోతున్న ప్రజాప్రతినిధులు**

**- దంచి కొడుతున్న ఎండలు దాహాని గురవుతున్న ప్రజలు**

**- ఓట్లకే ప్రజలను వాడుకుంటున్న నాయకులు**

**- ప్రజలకు దాహాని తీర్చలేకపోతున్న నాయకులు**

ఆత్మకూర్, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు పట్టణ కేంద్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం గత మార్చి నెల లో చలివేంద్రాలు అంబలి కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం మార్చి నెల అయిపోయిన ఏప్రిల్ నెల వచ్చిన గాని చలివేంద్రాలు ఏర్పాటు చేయలేదు. చలివేంద్రాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి వెళ్లలేదు. పట్టణ కేంద్రంలో శృతి జ్యువెలర్స్ ఆధ్వర్యంలో ఒక చలివేంద్రాన్ని మాత్రమే ఏర్పాటు చేశారు. ప్రజలు ఎక్కువ ఉన్నచోట చలివేంద్రాలు అంబలి కేంద్రాలు ఏర్పాటు చేయాలి. గాంధీచౌక్ అంబేద్కర్ చౌక్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎమ్మార్వో కార్యాలయం వద్ద ప్రజలే ఉన్నచోట చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. మండలానికి వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు దాహాన్ని తీర్చుకోవడానికి హెరీటల్ దగ్గరికి వెళ్తే టీ తాగుతూనే నీళ్లు త్రాగాలని హెరీటల్ యజమానులు అన్నారు. హెరీటల్ యజమానులు నీళ్లు కొనుకుంటున్నామని ప్రజలకు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు మండల కేంద్రంలో ఎండలు తీవ్రంగా ఉన్నందువలన ప్రజలు దాహానికి గురవుతున్నారు ప్రజలు కోరారు.

# పకడ్బందీగా పోలింగ్ విధులు అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే ఆదేశాలు జారీ**





భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): పూర్తి అవగాహనతో పోలింగ్ విధులను పక్కడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం నాడు భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో భువనగరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానం, ఈవీఎం యంత్రాల పనితీరుపై జరిగిన రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు సంబంధించిన పూర్తి మెటీరియల్ మీకు అందించడం జరిగిందని, పోలింగ్ రోజు నిర్వహించే విధులు, ఈవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ పై అవగాహన పొందాలని, ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, మొత్తం పోలింగ్ సామాగ్రిని పొందాలని, ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, నిబంధనల ప్రకారం మాక్ పోల్ నిర్వహించాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, కలెక్టరేట్ ఏఓ. జగన్మోహన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ బార్ కౌన్సిల్ అధ్యక్షుని సన్మానించిన రమావత్ రమేష్ నాయక్

దేవరకొండ ప్రతినిధి, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): దేవరకొండ కోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా ఎన్నికైన తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బహుజన బిడ్డ గాజుల ఆంజనేయులు ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామావత్ రమేష్ నాయక్ వారి ఇంటికి వెళ్లి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవృత్తిలో వారు చేసినటువంటి ఎన్నో సేవలు గుర్తుచేస్తూ ఆ సేవలకు ప్రతిరూపమే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలుపొందడానికి కారణమైందని రాబోయే కాలంలో వారు మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ టి ఎస్ రాష్ట్ర కార్యదర్శి ముదిగొండ ఎలేష్ మాదిగ, బిఆర్ఎస్ నాయకులు శేఖర్, గోవర్ధన్, నాగరాజు, తదితరులు ఉన్నారు.



# ఇంటి పన్ను చెల్లించి రాయితీ పొందండి

కీసర, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): దమ్మాయిగూడ పట్టణ ప్రజలు ముందస్తుగా ఇంటి పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ ఎస్. రాజమల్లయ్య తెలిపారు. తెలంగాణ పురపాలక చట్టం 2019 నందలి సెక్షన్ 100 (1) ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈనెల 30 లోపు ముందస్తుగా చెల్లింపు చేసేవారికి ఇంటి పన్నులో 5 శాతం రాయితీ పొందవచ్చని అన్నారు. ఈ అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటి పన్నులు స్వీకరించడానికి మీ వద్దకు వస్తున్నటువంటి బిల్ కలెక్టర్ వద్ద లేదా ఆన్ లైన్ emunicipal.telangana.gov.in లో, కార్యాలయంలో నగదు చెల్లించాలని కోరారు.



# పాత బస్టాండ్ పునః ప్రారంభం ఒక చారిత్రాత్మక విజయం

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): పట్టణంలోని పాత బస్టాండ్ పునః ప్రారంభం ఒక చారిత్రాత్మక విజయమని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. త్వరలో ప్రారంభం చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక తరఫున ఆయన డిమాండ్ చేశారు. చైనా బజారు తీసివేయాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, కష్టపడ్డ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పాత బస్టాండ్ స్థలాన్ని కొందరు ఆక్రమించగా గత 3సంవత్సరాలుగా పోరాటం చేసి విజయం సాధించామన్నారు.



# అయోధ్య రామయ్య కు చేరుకున్న అమరచింత పద్మశాలి పట్టు వస్త్రాలు

ఆత్మకూర్, ఏప్రిల్ 02(తీన్మార్ న్యూస్): అయోధ్య రాములవారికి వనపర్తి జిల్లా అమరచింత మండలం పద్మశాలీలు దోతి కండువాను అయోధ్య ఆంజనేయ స్వామి కి మరియు గరుడ వాహనానికి పట్టు వస్త్రాన్ని వస్త్రం లేచి అమరచింతలోని సకా రవేష్ మరియు పద్మశాలిలు పట్టు వస్త్రాలను నేత కార్మికులు ఉపవాస దీక్షలతో తయారుచేసి అయోధ్యలోని తీర్థ క్షేత్ర ట్రస్ట్ చంపతురాయి శ్రీరామ్ అయోధ్య తీర్థ ట్రస్టు అధ్యక్షులు వారికి మంగళవారం రోజు అందజేశారు.



# భారీగా నగదు పట్టివేత

**– భూపాలపల్లి ఫ్లయింగ్ స్క్వాడ్ కు అందజేత**



శాయంపేట: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం వాహన తనిఖీలు చేపట్టగా రూ.6 లక్షల 40 వేల నగదును పట్టుకొని సీజ్ చేసి భూపాలపల్లి ఫ్లయింగ్ స్క్వాడ్ టీంకు అప్పగించినట్లు ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం
లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కొత్తగట్టు సింగారం స్టేజి వద్ద వాహన తనిఖీలు చేపట్టగా ములుగు జిల్లా కాట్రపల్లి కి చెందిన ఎటుకూరి వెంకన్న టీఎస్03 ఇవి 3336 వాహనంలో ఎటువంటి ఆధారాలు లేకుండా రూ.3 లక్షల 90 వేల నగదు తీసుకెళు తుండగా తనిఖీలలో పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. చిట్యాల మండలం జూకల్లుకు చెందిన తాట రాజబాబు ఏపీ 36 టిఏ 8846 వాహనంలో 2 లక్షల 50 వేల నగదు తీసుకెళ్తుండగా వాహన తనిఖీలలో పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. మొత్తంగా రూ.6 లక్షల 40,000 నగదును పంచనామా చేసి భూపాలపల్లి ఫ్లయింగ్ స్క్వాడ్ టీంకు అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు ఎటువంటి ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తీసుకెళ్లవద్దని హెచ్చరించారు. ఎన్నికల నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని ఎస్ఐ ప్రమోద్ కుమార్ తెలిపారు.

# వడదెబ్బ..తస్మాత్ జాగ్రత్త..

**– అత్యధికంగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు**
**– ముందస్తు జాగ్రత్తతో ఉపశమనం**



మల్హర్ రావు: వేసవి కాలంలో ఎండలు మండుతున్న నేపథ్యంలో జనం ఇప్పటికే బెంబేలెత్తుతున్నారు. ఉదయం పది గంటలకు ఎండ తీవ్రత పెరుగుతుంది. ప్రతిరోజూ 40 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఉదయం 11 గంటలకే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్న పరిస్థితి. అత్యవసరం అయితే తప్పా ప్రజలు బయటకు రాని పరిస్థితి. ఒకవేళ ఎండలో వెళితే వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉంది.

**వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు:**

వేసవిలో డీహైడ్రేషన్ అధికంగా ఉంటుంది. రోజుకు కనీసం 15 గ్లాసుల నీళ్లు తాగాలి. ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు నీడన/చల్లని ప్రదేశంలో ఉండేందుకు ప్రయత్నం చేయాలి. ఆల్కహాల్, సిగరెట్, కార్బొనైటెడ్ వంటి వాటికి దూరంగా ఉండాలి. ఎండలో వెళ్ళేటప్పుడు కళ్ళకు సన్ గ్లాసెస్, తలకు టోపి వంటివి ధరించాలి. వేడి వాతావరణంలో శారీరక శ్రమ కార్యక్రమాలు చేయడం మంచిది కాదు. ఒకవేళ చేస్తే ప్రతి 30 నిమిషాలకు ఒకేసారి 5 నిమిషాలు నీడలో ఉండేలా చూసుకోవాలి. ఆహారంలో ఎక్కువగా ద్రవపదార్థాలు ఉండేలా చూసుకోవాలి. ప్రయాణాల్లో సోడియం, ఎలాక్ట్రోలైట్ వంటి ద్రవనాలు మంచిది.

**చేయకూడని పనులు:**

మండువేసవిలో తీవ్ర ఉష్ణోగ్రత ఉన్న సమయంలో ఎక్కువగా తిరగరాదు. రోడ్లపై అమ్మే కలుషిత ఆహారం తినవద్దకు. ఇంట్లో వండుకున్నవి మాత్రమే తినాలి. మాంసాహారం తగ్గించి తాజా కూరగాయలు ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలి. నిటిశాతం ఎక్కువగా పండ్లు, కూరగాయలను ఆహారంగా తీసుకోవాలి. పుచ్చకాయలు, కిరదోసా, కార్జుర, తాటిముంజలు, బిరకాయలు, సొరకాయలు వంటి వాటిలో నీటిశాతం పుష్కలంగా ఉండటమే కాకుండా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. వీటివల్ల కడుపు నిండినట్లుగా అయి డైట్ కంట్రోల్ అవుతుంది. శీతల పానీయాలు అధికంగా షుగర్ వేసిన జ్యూస్ లు మ్యాంగో, సపోటా వంటివి తీసుకుంటే బరువు తగ్గిపోగా కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. వేసవిలో ఆకలి తక్కువగా, దాహం ఎక్కువగా ఉంటుంది. జీర్ణక్రియలో ను జీర్ణక్రియలోను తేడాలు వస్తుంటాయి. డైట్ పాటిస్తూ కాలానికి అనుగుణంగా ఆహారపదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండి బరువు నియంత్రించవచ్చు. నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు ఎక్కువగా తీసుకోవాలి.

**వడదెబ్బ లక్షణాలు:**

వడదెబ్బ తగిలిన వారిలో కాళ్ల వాపులు, కళ్ళు తిరగడం, శరీర కండరాలు పట్టుకోవడం, తీవ్రంగా జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అధిక చెమట పట్టడం, తల తిరిగి పడిపోవడం వంటివి జరిగితే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి సత్వరమే వైద్యం అందించాలి.

**ప్రాథమిక చికిత్స:**

వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నిడకు తీసుకెళ్లాలి. చల్లని నీరు, ఐస్ తో ఒళ్ళంతా తుడువాలి. చల్లని గాలి తగిలేలా చూడాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరిబొండాలు, లేదా చిటికెడు ఉప్పు, చక్కెర కలిపిన నిమ్మరసం గ్లూకోజ్ ద్రవణం లేదా ఓరల్ డి హైడ్రేషన్ ద్రవణం (ఓఆర్ఎస్) త్రాగించవచ్చు. వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలోకి వెళితే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

# సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు



శంకరపట్నం: శంకరపట్నం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గౌడ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బహుజన విప్లవ వీరుడు, సర్దార్ పాపన్న బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు తాగి ఆరుగురికి అస్వస్థత..



వేములవాడ రూరల్: కల్తీ కల్లు వారి ప్రాణాలమీదకు తెచ్చింది, కల్తీకల్లు తాగడంతో తీవ్ర అస్వస్థకు గురయారు, ఈ విషాదకర ఘటన వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. అస్వస్థకు గురైన సురేష్, ప్రకాష్, తిరుపతి, శ్రీనివాస్, రాజు, రాజులను గ్రామస్థులు గమనించి చికిత్స నిమిత్తం వేములవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఇందులో అయిదుగురు పరిస్థితి మెరుగ్గా ఉన్నట్లుగా వైద్యులు గుర్తించారు, ఒకరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. డీఎస్పీ నాగేంద్రాచారి, రూరల్ ఎస్ఐ మారుతి ఆసుపత్రికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రూరల్ ఎస్ఐ మారుతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పరువు పోయిందని మనస్తాపం చెంది ఆత్మహత్య.

డిచ్ పల్లి: తన పరువు పోయిందని మనస్తాపం చెంది పాఠశాల అవరణ లో ఉన్న ఒక చెట్టుకు వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం వరద రాత్రి మండల కేంద్రంలోని ఘన్పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై మహేష్ తెలిపిన వివరాలకు ప్రకారం..

ఘనపూర్ గ్రామానికి చెందిన మచ్చ ప్రవీణ్ కుమార్ (43) అదే గ్రామానికి చెందిన మల్లు బాయి మృతిని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను అందరి ముందు బూతు పురాణంతో తిట్టడంతో, గొడవ పెట్టుకోవడంతో మృతుడు తన పరువు పోయిందని మనస్థాపానికి గురై అర్ధరాత్రి సమయంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. మృతిని భార్య మచ్చ శివరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని మార్చురికి తరలించినట్లు ఎస్సై వివరించారు. మచ్చ ప్రవీణ్ కుమార్ మృతికి కారణమైన మల్లు బాయి ని మంగళవారం అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.



# సీపీఐ(ఎం) అభ్యర్ధిది ప్రజా ఉద్యమ చరిత్ర ఆదరించి గెలిపించండి

**– కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**
**– 19న జహంగీర్ నామినేషన్**
**– హాజరుకానున్న ఏచూరి, బృందాకరత్**



ఆలేరుటౌన్: సాధారణ నిరుపేద కుటుంబం నుంచి వచ్చి, 35 సంవత్సరాలుగా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను ఆదరించి గెలిపించాలని కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కోరారు. యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని లక్ష్మీగార్డెన్‌లో సోమవారం సీపీఐ(ఎం) నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నాయకులు ఎంఏ ఇక్బాల్, దుపటి వెంకటేష్, బోలగాని జయరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుపల్లి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి శ్యామల కిరణ్‌కుమార్ రెడ్డిని, బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంను నియోజకవర్గంలో ప్రజలు ఎవరూ గుర్తు పట్టరన్నారు. బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన బూర నర్సయ్యగౌడ్‌తోపాటు ఇతర పార్టీల అభ్యర్థులందరూ.. డబ్బులు సంపాదించడం, ఆస్తులను కాపాడు కోవడం కోసం తరచూ పార్టీలు మారుతూ పోటీలో ఉంటున్నారని విమర్శించారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ నీతి నిజాయితీతో పాటు మచ్చలేని మనిషి అని చెప్పారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి జహంగీర్‌ను గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ దేశంలో ప్రమాదకరమైన పార్టీగా మారిందన్నారు. ప్రశ్నించే వారిని అణగదొక్కడం, సీబీఐ ఈడీ, సీఐడీతో బెదిరింపులు, కేసులు, అరెస్టు చేయించడంతో ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ ముస్లిముల మధ్య తగాదాలు పెంచుతున్నారన్నారు. ఎదురు నిలబడి ప్రశ్నిస్తున్న ప్రాంతీయ పార్టీల నాయకులు కేజ్రీవాల్, కవిత వంటి నాయకులను ఈడీ, సీఐడీ, సీబీఐ సంస్థలతో అరెస్టు చేయించి జైళ్లలో పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఏర్పర్చిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారన్నారు. దేశంలో 50 ఏండ్ల తర్వాత ప్రతిపక్షాలన్నీ ఒకే వేదికపైకి వచ్చి బీజేపీ విధానాలను నిరసిస్తూ.. ఢిల్లీలో రాంలీలా మైదానంలో సభ ఏర్పాటు చేశారని చెప్పారు.
సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో అనేక పదవులు పొంది ఆ తర్వాత బీజేపీలో చేరి ఆస్తులు కాపాడుకోవడానికి బూర నర్సయ్యగౌడ్ మళ్లీ పోటీ చేస్తున్నారని చెప్పారు. సీపీఐ(ఎం) ఉద్యమ ఫలితంగానే ఆలేరు గొలనుకొండలో, మాటూరులో భూ పంపిణీ జరిగిందని చెప్పారు. పిట్టలగూడెంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశామన్నారు. కట్కూరి సుశీలాదేవి, రాఘవరెడ్డి, ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి లాంటి కమ్యూనిస్టులు ఏనాడూ పదవుల కోసం పాకులాడ లేదని, ప్రజల కోసమే బతికారని చెప్పారు. తాను 1992 నుంచి ప్రజా ఉద్యమంలో ఉన్నానని, ఏనాడూ పదవుల కోసం ఎదురు చూడలేదని అన్నారు. ప్రజాసమస్యలపై నిత్యం పోరాడే తనకు ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఏప్రిల్ 19వ తేదీన నామినేషన్ కార్యక్రమానికి సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకారత్ హాజరవుతారని చెప్పారు. రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జగదీష్ మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మంగ నరసింహులు, కల్లూరు మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టాలీవుడ్లో వరుస విషాదాలు.. రెండు రోజుల వ్యవధిలో ముగ్గురి మృతి!



హైదరాబాద్: తెలుగు సినీ పరిశ్రమలో వరుస విషాదాలు నెలకొన్నాయి. రెండు రోజుల వ్యవధిలో ముగ్గురు సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు కన్నుమూయడం షాక్ కలిగిస్తోంది. ప్రముఖ చిత్ర కారుడు, కాస్ట్యూమ్ డిజైనర్ పిట్టంపల్లి సుదర్శన్ అలియాస్ దాసి సుదర్శన్ కన్నుమూశారు. ఆయన వయసు 72 సంవత్సరాలు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మిర్యాలగూడలోని తన స్వగృహంలో సోమవారం నాడు గుండెపోటుకు గురయి కన్నుమూశారు. కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 88లో బి నర్సింగరావు దర్శకత్వంలో వచ్చిన 'దాసి' సినిమాకు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేసి ఆ సినిమాకు ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా జాతీయ అవార్డు సైతం అందుకున్నారు సుదర్శన్. అప్పటినుంచి దాసి సుదర్శన్ గా ఆయన గుర్తింపు పొందారు. ఇక వారం రాత్రి 8 గంటల సమయంలో డబ్బింగ్ సినిమాలకు మాటలు అందిస్తూ వచ్చిన శ్రీ రామకృష్ణ అనారోగ్య కారణాలతో కన్నుమూశారు.
తమిళ సినీ దర్శకులు శంకర్ మణిరత్నం డైరెక్ట్ చేసిన ఎన్నో తమిళ సినిమాలను తెలుగులో రిలీజ్ చేస్తున్నప్పుడు శ్రీరామకృష్ణ మాటలు అందిస్తూ ఉండేవారు. చివరిగా రజనీకాంత్ హీరోగా నటించిన దర్బార్ సినిమాకి ఆయన మాటలను అందించారు. సుమారు 74 ఏళ్ల వయసులో అనారోగ్య కారణాలతో ఆయన కన్నుమూశారు. ఇక తాజాగా సినీ పరిశ్రమకు చెందిన నటుడు ఒకరు కన్నుమూశాడు. ఎన్నో తమిళ, తెలుగు సినిమాల్లో హాస్యనటుడిగా ప్రసిద్ధి చెందిన నటుడు విశ్వేశ్వరరావు కన్నుమూశారు. 62 ఏళ్ళ వయసులో అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు బుధవారం జరగనున్నాయని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆయన భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం చెన్నై సమీపాన సిరుశేరిలోని ఆయన నివాసంలో ఉంచారు. ఇక విశ్వేశ్వరరావు స్వస్థలం కాకినాడ. ఆయన పలు తెలుగు, తమిళ చిత్రాల్లో కమెడియన్ గా అలరించారు.

# తగ్గిన బంగారం ధర.. అయినా రూ.69 వేల పైనే..



హైదరాబాద్: హైదరాబాదులో నిన్న ఆల్ టైమ్ హైని తాకిన బంగారం ధరలు మంగళవారం కాస్త తగ్గాయి. తగ్గిన తర్వాత కూడా బంగారం రేటు భారీగానే ఉంది. ఒక నెల క్రితంతో పోలిస్తే పుత్తడి ధర 8.38 శాతం పెరిగింది. మార్చిలో బంగారం ధర 8.38 శాతం పెరిగింది. ప్రస్తుతం నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.63,500 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.69,260గా ఉన్నాయి. మార్చి 1న హైదరాబాద్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల స్వర్ణం ధర రూ.57,900 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.63,160గా ఉంది.
ఢిల్లీలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ. 6954 ఉండగా.. 22 క్యారెట్ల ఒక గ్రాము పుత్తడి ధర రూ.6376 గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో నిన్న బంగారం ధర ఔన్స్‌కు 2,263.53 %ఖూణ% వద్ద కొత్త జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి.
హైదరాబాద్, భారతదేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరల పెరుగుదలకు చైనా సెంట్రల్ బ్యాంక్ డిమాండ్ పెరగడమే కారణమని చెబుతున్నారు. అంతే కాకుండా అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గించే అవకాశం ఉండటం పుత్తడి ధర పెరగడానికి కారణంగా విశ్లేషిస్తున్నారు.
తక్కువ-వడ్డీ రేట్ల అంచనాలు బంగారంతో పోలిస్తే పెట్టుబడిదారులకు ఆర్థిక సాధనాలను తక్కువ ఆకర్షణీయంగా చేస్తాయని చెబుతున్నారు. మధ్య ఆసియాలోని భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కూడా బంగారానికి డిమాండ్‌ను పెంచుతున్నాయని పేర్కొంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ వివాదం ఎర్ర సముద్రం ప్రాంతానికి వ్యాపించడం, భౌగోళిక రాజకీయ అనిశ్చితి మధ్య పెట్టుబడిదారులు పుత్తడిపై పెట్టుబడికి మొగ్గు చూపడంతో బంగారం ధర పెరుగుతోంది.
దేశీయంగా పెళ్లిళ్లు ఉండడంతో కూడా బంగారానికి డిమాండ్ పెరిగింది. వధూవరులకు ఎక్కువగా బంగారు ఆభరణాలుగా బహుమతిగా ఇస్తుంటారు.
హైదరాబాద్, ఇతర భారతీయ నగరాల్లో బంగారం ధరలు రూ. 70,000 మార్కుకు సమీపంలో ఉన్నందున, అవి ఈ మార్కును దాటుతాయా లేదా ట్రెండ్ రివర్స్ అవుతుందా అనేది చూడాల్సి ఉంది. ఇక వెండి కిలో రూ.79,000 పెరిగినట్లు తెలుస్తోంది.

# వేములవాడలో వ్యక్తి దారుణ హత్య..

## స్నేహితులే కొట్టి చంపారా?

రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో దారుణం చోటు చేసుకుంది. పట్టణంలోని భగవంత నగర్‌లో సిద్రం మహేశ్ (46) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడిది ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంగా గుర్తించారు. గత కొన్ని సంవత్సరాలుగా వేములవాడలో కూలి పని చేస్తూ ఉపాధి పొందుతున్న మహేశ్ రాత్రి స్నేహితులతో కలిసి మద్యం తాగిన తరుణంలో గొడవ జరిగినట్లుగా సమాచారం. సమాచారం అందుకున్న వేములవాడ పట్టణ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఎండలు మండుతున్నాయి..జాగ్రత్తలు తీసుకోండి

**– రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**



హైదరాబాద్: ఏప్రిల్, మే నెలల్లో అధిక ఉష్ణోగ్రతతో కూడిన ఎండలు ఉన్నందున వడదెబ్బ, డీ–హైడ్రేషన్ తదితర వ్యాధులకు గురికాకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తాగునీటి సరఫరా, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ధాన్యం కొనుగోలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో సోమవారం ఆమె హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, దాన కిషోర్, క్రిష్టినా చోంగ్తు, సందీప్ సుల్తానియా, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సీడీఎంఏ దివ్య, విద్యా శాఖ కమిషనర్ దేవసేన, కుటుంబ ఆరోగ్య శాఖ కమిషనర్ కర్ణన్, జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఈ రెండు మాసాల్లో ఉత్తర తెలంగాణా ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరుకుని తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశముందని తెలిపారు. అందువల్ల వేసవిలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజలకు తగిన అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవీ ఫ్లూయిడ్లు, ఇతర మందులను పెద్ద మొత్తంలో పంపిణీ చేశామనీ, వాటన్నింటినీ సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో అందుబాటులో ఉంచామని వెల్లడించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆశా కార్యకర్తలతో పాటు ఉపాధి హామీ పనుల కేంద్రాలవద్ద కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 4 గంటల మధ్య పిల్లలు, వద్ధులు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏ ఒక్కరు కూడా ఎండదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత చర్యలను చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

మంచినీటి సరఫరా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు

మంచినీటి సరఫరాను మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రతీ మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్టు సీఎస్ తెలిపారు.

ప్రతీ రోజు మంచినీటి సరఫరాను పర్యవేక్షించటానికి మండలానికి జిల్లా స్థాయి అధికారినీ, వార్డు, గ్రామానికి మండల స్థాయి అధికారిని నియమిస్తున్నట్టు చెప్పారు. స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో మొత్తం జిల్లాలో ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఏ గ్రామంలోనైనా మంచినీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడితే, ఆయా గ్రామాల్లోని వ్యవసాయ బావుల నుంచి అద్దె ప్రాతిపదికపై నీటిని సరఫరా చేయాలని సూచించారు. వాటర్ ట్యాంకర్ల ద్వారా కూడా నీటిని అందించాలన్నారు. ఇప్పటికే, అన్ని గ్రామాలు, వార్డులలోని బోరుబావుల మరమ్మతులు, ఫ్లషింగ్‌లను పూర్తి చేయడంతోపాటు పైప్‌లైన్ల లీకేజీలను అరికట్టినట్టు సీఎస్ తెలిపారు.

# రూ.లక్షకు మించి డ్రా చేస్తున్నారా..

## ఎన్నికల సంఘం హెచ్చరిక తెలుసా



ఢిల్లీ: ఎన్నికలు సమీపిస్తున్న వేళ అక్రమంగా తరలిస్తున్న డబ్బును కట్టడి చేయడంపై ఎన్నికల సంఘం దృష్టి సారించింది. ఈ క్రమంలో బ్యాంకులకు ఈసీ కొన్ని సూచనలు జారీ చేసింది.

బ్యాంక్ ఖాతాలో రూ. 1 లక్ష కంటే ఎక్కువ డిపాజిట్ చేయడం లేదా విత్‌డ్రా చేస్తే జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వాలి. గత రెండు నెలల్లో అటువంటి డిపాజిట్లు లేదా ఉపసంహరణలు చేయని వారికి ఈ నియమం వర్తిస్తుంది.

ఇది కాకుండా ఏదైనా బ్యాంకు ఖాతా నుంచి రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు డ్రా చేస్తే దాని సమాచారాన్ని జిల్లా ఎన్నికల అధికారి, ఆదాయపు పన్ను శాఖ నోడల్ అధికారికి అందజేయాలి. అలాగే బ్యాంకులన్నీ అనుమానాస్పద లావాదేవీల గురించి జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వాలి. ఈసీ నియమించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీతో జరిగిన సమావేశంలో ఎన్నికల వ్యయానికి సంబంధించి ప్రధాన ఎన్నికల అధికారి ఈ సూచనలు చేశారు.

ఇందులో దాదాపు ప్రధాన బ్యాంకులకు చెందిన 51 మంది అధికారులు పాల్గొన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థి ఎన్నికల ఖర్చుల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరవాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. అభ్యర్థి తన పేరుతో లేదా ఏజెంట్‌తో కలిసి ఉమ్మడి ఖాతాను కూడా తెరవవచ్చు.

బ్యాంక్ లేదా పోస్టాఫీసులో అకౌంట్ ఓపెన్ చేసుకోవచ్చు. ఇందుకోసం ప్రత్యేక కౌంటర్లు ఓపెన్ చేయాలని అన్ని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది ఈసీ. ఎన్నికల సమయంలో పట్టుబడ్డ నగదు తీసుకువెళ్లేందుకు క్యూఆర్ రసీదును ఈఎస్ఎంఎస్ పోర్టల్ నుంచి రూపొందించి నగదు రవాణా చేసే వాహనంతో పాటు వచ్చే అధికారులు, ఉద్యోగులకు అందజేయాలని సూచించింది. దీన్ని తనిఖీ సమయంలో చూపాలి. నగదు సమాచారం %ు=% రసీదుతో సరిపోలకపోతే దాన్ని ఉల్లంఘనగా పరిగణిస్తారు.

# ఏఐ వాడని వైద్యులు నిరర్థకం

**: ప్రముఖ సర్జన్ అతుల్ గవాండె**



న్యూఢిల్లీ : ఆరంభంలోనే వ్యాధిని గుర్తించేందుకు సాయపడే కృత్రిమ మేథను (ఏఐ) ఉపయోగించని వైద్యులు నిరర్థకమని ప్రముఖ సర్జన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఏఐ ద్వారా డాక్టర్లను రీప్లేస్ చేయలేమని, కానీ ఏఐని ఎలా వినియోగించాలో తెలియని డాక్టర్ స్థానంలో ఈ టెక్నాలజీ వాడకం తెలిసిన మరో డాక్టర్ ముందుకొస్తారని ప్రముఖ అమెరికన్ సర్జన్, రచయిత, యూఎస్‌ఎయిడ్ గ్లోబల్ హెల్త్ చీఫ్ డాక్టర్ అతుల్ గవాండె పేర్కొన్నారు. భారత్–అమెరికా గ్లోబల్ హెల్త్ పార్టనర్‌షిప్ బలోపేతం దిశగా భారత్ పర్యటనలో ఉన్న అతుల్ ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు ముచ్చటించారు. ఏఐ వ్యవస్థల వినియోగంతో వచ్చే ప్రయోజనాలు ఇప్పటికే మన కండ్ల ముందున్నాయని చెప్పారు. ఏఐ సిస్టమ్ ద్వారా వెంటనే చదవగలిగే ఛాతీ ఎక్స్–రే సిస్టమ్‌లు అభివృద్ధి చేయబడ్డాయని తెలిపారు. దీంతో రోగి పరిస్థితిని తక్షణమే ఆకళింపు చేసుకోవచ్చని చెప్పారు. ఫలితంగా రోగికి సత్వర చికిత్స అందుతుందని, ప్రజల ప్రాణాలు కాపాడటంలో ఇది ఉపకరిస్తుందని అన్నారు. ఎంతోమంది ప్రాణాలను బలిగొంటున్న టీబీ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించవచ్చని గవాండె తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో ఉద్యకారులనూ వదల్లేదు

**– సిట్ ఇన్‌చార్జి కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డికి కెకె.మహేందర్‌రెడ్డి ఫిర్యాదు**



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్‌లో ఉద్యమకారులను సైతం వదల్లేదని, వారి ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారని కాంగ్రెస్ నాయకులు, సిరిసిల్ల ఇన్‌చార్జి కెకె.మహేందర్ రెడ్డి ఆరోపించారు. తన ఫోన్ ట్యాంపింగ్ చేశారని, విచారణను పారదర్శకంగా జరిపించాలని కోరుతూ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యన్నెం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సోమవారం ఆయన హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని సిట్ కార్యాలయానికి వచ్చారు. సిట్ ఇన్‌చార్జి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డిని కలిసి కొన్ని సాక్ష్యాధారాలతో ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా కెకె.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది పాల్గొన్నారని, కానీ తెలంగాణ రాష్ట్ర ఫలితాలు మాత్రం ఒకే కుటుంబానికే వెళ్లాయన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఏలారని, పదేండ్లు వారికి ఇష్టమొచ్చినట్టు చేశారని ఆరోపించారు. భావస్వేచ్ఛకు, ప్రజాస్వామిక హక్కులు, పౌరహక్కులకు ఆటంకాలు కల్పిస్తూ ఫోన్ ట్యాపింగ్ చేయించారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తాము కేసీఆర్ కుటుంబంతో కలిసి మెలిసి తిరిగామని, అన్నదమ్ముండ్లుగా ఉండే వారమని గుర్తు చేశారు. అలాంటిది తమ ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో ఓ వార్ రూమ్ ఏర్పాటు చేశారని.. ప్రణీత్‌రావును సిరిసిల్లలోనే అరెస్టు చేశారని అన్నారు. సెలబ్రెటీలు, అధికారులు, వ్యాపారులతో పాటు ప్రముఖుల ఫోన్లు ట్యాంపింగ్ చేశారని తెలిపారు. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కేసీఆర్ ప్రభత్వంపైనా, కేటీఆర్‌పైనా ఫిర్యాదు చేశామని తెలిపారు. తన ఫోన్ సైతం ట్యాంపింగ్ చేయడంతో సిరిసిల్ల నాయకులు తనతో ఫోన్‌లో మాట్లాడాలంటే భయపడేవారని అన్నారు. నిజాయితీగా విచారించాలని, అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. సానుకూలంగా స్పందించిన సీపీ అన్ని కోణాల్లో విచారణ జరిపిస్తామని తమకు హామీనిచ్చినట్టు తెలిపారు.

# మాస్కోలో దాడి.. మూడో ప్రపంచ యుద్ధానికి సిగ్నలా ?



రష్యా రాజధాని మాస్కోలో శుక్రవారం ఉగ్రదాడి జరిగింది. మాస్కో సమీపంలోని ఒక కాన్సర్ట్ హాలులో ఐదుగురు ముష్కరులు కాల్పులు జరిపారు. ఇందులో ఇప్పటివరకు 140 మంది మరణించారు. 100 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. ఈ ఉగ్రదాడి ఎవరు చేశారన్నది ఇంకా వెల్లడి కానప్పటికీ.. ఈ దాడికి సంబంధించి అమెరికాలో అనేక కుట్రలు జరుగుతున్నాయి. రష్యాపై ఈ దాడి ఏ సిద్ధాంతం వల్ల జరిగిందో తెలుసుకుందాం.

మొదటి సిద్ధాంతం

శుక్రవారం రష్యాలో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి అనేక సిద్ధాంతాలు వెలువడ్డాయి. ఇందులో మొదటి సిద్ధాంతం ఏమిటంటే.. అమెరికా, నాటో రష్యాపై ఈ దాడి చేశాయి. తద్వారా రష్యా కోపం తెచ్చుకుం టుంది. దీంతో మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమ వుతుంది. దాడి తరువాత మూడవ ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించ ్డానికి ఇది మొదటి మెట్టు కావచ్చని స్పష్టంగా సూచిస్తోంది. దీని కారణంగా రష్యా ఆగ్రహం చెందుతుంది. ఆలోచన లేకుండా కొన్ని చర్యలు తీసుకుంటుందనేది దాని అభిప్రాయం కావొచ్చు. రెండవ సిద్ధాంతం ఈ దాడికి సంబంధించిన రెండవ సిద్ధాంతం ప్రకారం, రష్యా యుద్ధంలో ముందుకు సాగడానికి పెద్ద కారణం లభించేలా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ దాడికి పాల్పడ్డారని చెబుతున్నారు. ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్ మళ్లీ రష్యాకు నాయకత్వం వహించారు.

మూడవ సిద్ధాంతం

మాస్కో సమీపంలోని కాన్సర్ట్ హాల్‌పై ఉగ్రవాదుల దాడిలో మూడవ సిద్ధాంతం ఉద్భవించింది. ఈ దాడిలో అమెరికన్ డీప్ స్టేట్ హస్తం ఉండవచ్చు. తద్వారా రష్యా, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమవుతుంది. తద్వారా ఆయుధాలు విక్రయించే కంపెనీలు లాభాలు పొందుతాయి. ఈ సిద్ధాంతం ప్రకారం, అమెరికా డీప్ స్టేట్ గణనీయంగా ప్రయోజనం పొందవచ్చు.

ప్రపంచ వ్యాప్తంగా ఖండన

మాస్కోలో జరిగిన ఈ దాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండించారు. ఈ దాడిని సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించగా, గల్ఫ్ దేశాల సెక్రటరీ జనరల్ కూడా దాడి బాధితులకు సంతాపం తెలిపారు. ఈ ఉగ్రదాడిపై ఇటలీ ప్రధాని కూడా తీవ్రంగా స్పందించారు. మాస్కోలో అమాయక పౌరుల ఊచకోత సంఘటన ఆమోదయోగ్యం కాదని మెలోని అన్నారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ దాడిని తీవ్రంగా ఖండించారు.

# మావోయిస్టులకు వరుస షాకులు: మరో భారీ ఎన్‌కౌంటర్ 8మంది మావోయిస్టులు హతం!!



హైదరాబాద్: మావోయిస్టులకు వరుస షాకులు తగులుతున్నాయి. మొన్నటికి మొన్న బీజాపూర్ జిల్లాలో ఎన్కౌంటర్ జరిగి ఆరుగురు మావోయిస్టులు మృతిచెందగా, తాజాగా ఛత్తీస్ గడ్ భీకర ఎన్కౌంటర్లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందిన ఘటన మావోయిస్టు పార్టీకి ఊహించని షాక్ అని చెప్పాలి.

ఒకవైపు సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంటే ఛత్తీస్ గడ్ సరిహద్దు దండకారణ్యం భీకర తుపాకీ శబ్దాలతో దద్దరిల్లుతోంది.

బీజాపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్

బీజాపూర్ జిల్లాలోని కొర్చోలి అటవీ ప్రాంతంలో ఈరోజు పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందారు. అనేక మంది మావోయిస్టులు ఈ ఘటనలో గాయపడినట్లు గా సమాచారం. బీజాపూర్ జిల్లాలోని లెంద్రా గ్రామానికి సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో మావోయిస్టులు దాగి ఉన్నట్టు సమాచారం రావడంతో మావోయిస్టుల ఏరివేతకు యాంటీ నక్సల్స్ ఆపరేషన్ చేపట్టారు.

ఇందులో భాగంగా డి ఆర్ జి బృందాలు, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సిఆర్పిఎఫ్, కోబ్రా కమాండ్ యూనిట్ బలగాలు దండకారణ్యంలో గాలింపు చేపట్టాయి. దీంతో మావోయిస్టులు కాల్పులు జరపగా, ఎదురు కాల్పులకు దిగిన పోలీసులు ఎనిమిది మందిని హతమార్చారు. మిగతావారు గాయాలపాలై అక్కడి నుంచి తప్పించుకున్నట్లు తెలుస్తుంది. పరారైన వారి కోసం కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతుంది.

సంఘటనా స్థలం నుంచి ఇన్సాస్, ఎల్ ఎం జి వంటి ఆటోమేటిక్ ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనా స్థలంలో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. సాధారణంగా ప్రతి సంవత్సరం మార్చి జూన్ మధ్య మావోయిస్టులు ఈ ప్రాంతంలో వ్యూహాత్మక ఎదురుదాడి శిక్షణ కార్యకలాపాలను నిర్వహిస్తారు. ఇక ఈ సంవత్సరం లోక్సభ ఎన్నికలు కూడా జరగనున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున దాడులు మావోయిస్టులు చేసే అవకాశం ఉందన్న సమాచారంతో ఆపరేషన్ చేపట్టారు.

యాంటీ నక్సల్స్ ఆపరేషన్ ..41 మంది మావోయిస్టులు హతం

ఇప్పటివరకు ఇటీవల కాలంలో మావోయిస్టుల పైన చేపట్టిన యాంటీ నక్సల్ ఆపరేషన్ లో మొత్తం 41 మంది మావోయిస్టులు హతమైనట్లు పోలీసులు వెల్లడించారు. ఇక త్వరలో ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో మొదటి దశలోనే ఏప్రిల్ 19వ తేదీన పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో ఎటువంటి మావోయిస్టులు కార్యకలాపాలకు పాల్పడకుండా అటవీ ప్రాంతాలను భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి.

# పీఆర్సీ బకాయిలు 750 కోట్లు

**ఇన్సూరెన్స్, మెడికల్ బిల్లులూ పెండింగ్‌లోనే**
**అల్లాడిపోతున్న ప్రభుత్వ ఉద్యోగులు**
**ముఖం చాటేస్తున్న రేవంత్ సర్కారు**
**నిధులను బట్టి చెలిస్తున్నామంటున్న అధికారులు**

హైదరాబాద్: రాష్ట్రంలో ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించిన బకాయిలు రూ.750 కోట్ల వరకు పేరుకుపోయాయి. దీనిపై దాదాపు 3 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీఆర్సీ బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తామని, వారి సమస్యల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి విస్మరిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

వేతన సవరణ కమిషన్ సిఫారసుల ప్రకారం రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు వారి వేతన స్కేళ్లను బట్టి కనిష్ఠంగా రూ.20 వేలు, గరిష్ఠంగా రూ.35-40 వేలు, సగటున రూ.25 వేల చొప్పున మొత్తం రూ.750 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉన్నది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు దాటిపోయినా ఈ బకాయిల ఊసెత్తడం లేదు. దీనిపై ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వ పెద్దలను, అధికారులను సంప్రదించినా ఎలాంటి ఫలితం లేకపోయిందని, ఉద్యోగులు వాపోతున్నారు. పీఆర్సీ బకాయిలకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రభుత్వం వద్ద ఉన్నప్పటికీ చెల్లింపులపై ఆర్థిక, ట్రెజరీ శాఖల అధికారులు స్పష్టత ఇవ్వడం లేదని మండిపడుతున్నారు. దీంతో ఉద్యోగుల పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు చావా రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇన్సూరెన్స్ బకాయిలు రూ.80 కోట్లు.. మెడికల్ బిల్లులు రూ.50 కోట్లు

రాష్ట్రంలో పీఆర్సీ బకాయిలతోపాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఇన్సూరెన్స్ బకాయిలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు కూడా భారీగా పేరుకుపోయాయి. వీటిలో ఇన్సూరెన్స్ బకాయిలు దాదాపు రూ.80 కోట్ల వరకు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు రూ.50 కోట్లకుపైగా ఉంటాయని స్వయంగా ఆర్థిక శాఖ అధికారులే అంగీకరిస్తున్నారు. ఈ బకాయిల చెల్లింపులను కూడా ప్రభుత్వం నిలిపివేసిందని ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లులపై ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు జరిపి, అనుమతి మంజూరు చేసినప్పటికీ ఆర్థిక శాఖ నుంచి ఆ డబ్బులు తమ ఖాతాల్లో జమ కావడం లేదని వాపోతున్నారు. అయితే, నిధుల లభ్యతను బట్టి ఉద్యోగ, ఉపాధ్యాయులకు బిల్లులు క్రమంగా చెల్లిస్తున్నామని, అవి క్రమంగా క్లియర్ అవుతున్నాయని ఆర్థిక శాఖ అధికారులు చెప్తున్నారు.

# గండిపేట కాలువకు గండి.. వృథాగా పోతున్న తాగునీరు



హైదరాబాద్: చారిత్రక గండిపేట కాలువకు ప్రమాదం ఏర్పడింది. కోకాపేట్ ప్రాంతంలో కాలువ కొంత మేరకు కూలిపోవడంతో తాగునీరు వృథాగా పోతోంది. చెరువు అలుగు మాదిరిగా కాలువ నుంచి నీరు బయటకు ప్రవహిస్తోంది.

భాగ్యనగరానికి ఇప్పటికీ గండిపేట ద్వారా తాగునీరు అందుతోంది. గండిపేట కాలవ నుంచి షేక్‌పేట్, మెహిదీపట్నం ఫిల్టర్‌బెడ్స్‌కి తరలించి, అక్కడి నుంచి పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తారు. గండిపేట కాలువకు ముప్పు వాటిల్లడం ఆందోళన కలిగిస్తోంది. గండిపేట పరిరక్షణ కోసం జలమండలిలో ప్రత్యేక బృందం ఉంది. జీఎం, డీజీఎం, మేనేజర్ స్థాయి అధికారులు ఉన్నారు. ఇంత మంది ఉన్నా భారీ స్థాయిలో నీరు వృథాగా పోతున్నా పట్టించుకోక పోవడం విడ్డూరం.

# ఆలివ్ షాట్స్.. ఇప్పుడిదే సరికొత్త ట్రెండ్

షాట్స్ అంటే మద్యానికి సంబంధించిన గ్లాసులే గుర్తుకొస్తాయి. కానీ ఇప్పుడో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే ఆలివ్ ఆయిల్ షాట్స్! ఓ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెను గుటుక్కున మింగేయడమే. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. సాక్షాత్తు కర్దాషిన్, జెన్నిఫర్ లోపెజ్ మద్దతిస్తున్న ట్రెండ్. జెన్నిఫర్‌కు ఆలివ్ ఆయిల్ మీద ఎంత నమ్మకం అంటే%ఔా% తన తరగని అందానికి రహస్యం బొటిక్స్, సర్జరీలు కాదు, ఆలివ్ ఆయిల్ సేవనమే అని చెబుతారు. నిజంగానే ఆలివ్ ఆయిల్‌తో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సంరక్షణకు దోహదం చేస్తాయట. గుండె నుంచి కాలేయం వరకు శరీరంలోని అన్ని అవయవాలకూ ఆలివ్ ఆయిల్ మేలు చేస్తుందనేది నిపుణుల మాట. భోజనానికీ భోజనానికీ మధ్య విరామంలో ఆలివ్ షాట్స్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు.



దీనికోసం ఎలాంటి రసాయనాలూ కలవని వర్జిన్ ఆలివ్ ఆయిల్‌ని రెండు చెంచాలు వాడాలి. అయితే, ఇలా చేయడం అందరి శరీరాలకు పడకపోవచ్చునీ, వైద్యులను సంప్రదించిన తర్వాతే ఆలివ్ షాట్స్ తీసుకోవాలనీ నిపుణులు సూచిస్తున్నారు.

# మౌత్‌వాష్ వాడటం మంచిదేనా.. నోటిలో పుండ్లు ఉంటే వాడొచ్చా ?

మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవారు. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడే టప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా..
మౌత్‌వాష్ వాడేస్తున్నారు. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్ వల్ల పళ్లకు బలమనీ, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయనీ, అలొవెరా లాంటి సహజ పదార్థాలు జోడించిన మౌత్‌వాష్ మరింత ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు. ఇంకా
బ్యాక్టీరియాను అరికట్టి, పంటి ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ కలిగిన మౌత్‌వాష్‌లు సాయపడతాయి.
హానికర సూక్ష్మక్రిములను అడ్డుకుని.. చిగుళ్లు గట్టిగా ఉండేలా, వాపులాంటి సమస్యలు రాకుండా చూసుకుంటాయి.
పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేస్తాయి.
శ్వాసలో దుర్వాసన హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి.



నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి.
..అయితే ఏ మౌత్‌వాష్ వాడాలి అనే విషయాన్ని దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

# ఈ డీటాక్స్ డ్రింక్స్‌తో అందం, ఆరోగ్యం సొంతం

ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని కోరుకోని వారంటూ ఉండరు. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్‌కు విపరీతమైన ఆదరణ పెరుగుతోంది. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో చిత్తయ్యే రోజుల్లో శరీరంలో పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపే ప్రక్రియ డీటాక్స్ డ్రింక్స్‌తో సాధ్యం కావడంతో వీటిని తీసుకునేందుకు పలువురు ఆసక్తి చేపుతున్నారు.
డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరానికి సహకరించేందుకు మనం తీసుకునే ఆహారంలో మార్పులు తప్పనిసరని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరంలోని కీలక అవయవాలు శుభ్రం అవుతాయి. వందల ఏండ్లుగా డీటాక్సింగ్‌ను ఎందరో అనుసరిస్తున్నారని, ఇది ప్రాచీన థెరఫీ అని మ్యాగీ పనెల్ తన బుక్ ది డిటాక్స్ కుక్‌బుక్ అండ్ హెల్త్ ప్లాన్‌లో రాసుకొచ్చారు. డీటాక్స్ జీర్ణ వ్యవస్థను శుభ్రం చేయడంతో పాటు శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను విసర్జించడంలో సహకరిస్తుంది. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్ ఆదరణ పొందుతున్నాయి. శరీరం నుంచి వ్యర్థాలను




తొలగించకుంటే అది కడుపుబ్బరం, గ్యాస్, తలనొప్పి, మలబద్ధకం, చర్మ సమస్యల వంటి పలు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రోజూ డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడం, జీవ క్రియల వేగం పెరగడం, జీర్ణశక్తి మెరుగవడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఇక ప్రతిరోజూ మనం ఎలాంటి డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవచ్చంటే..

# ఆరునెలల యోగాతో.. థైరాయిడ్ సమస్యకు చెక్..!

శరీరంలోని అతి కీలక గ్రంథుల్లో థైరాయిడ్ ఒకటి. ఈ హార్మోన్ తక్కువగా విడుదలయ్యే సమస్యను 'హైపోథైరాయిడిజం' అంటారు. ఈ ఇబ్బంది ఉన్నవారికి యోగా చక్కని ఉపశమనాన్ని ఇస్తుందని చెబుతారు నిపుణులు.
అందులోనూ 'హైపో..' మహిళలు ఆరు నెలలపాటు యోగా చేయడం వల్ల థైరాక్సిన్ మందుల మీద ఆధారపడాల్సిన అవసరం గణనీయంగా తగ్గిందని ఓ అధ్యయనం తెలిపింది.

1. విపరీత కరణీయ ఆసనం

ఈ ఆసనంలో శరీరాన్ని గోడకు ఆనించి కాళ్లు పైకి ఎత్తాలి. ఈ భంగిమ థైరాయిడ్ గ్రంథికి రక్త సరఫరా సాఫీగా జరిగేలా చేస్తుంది. థైరాయిడ్ పనితీరును క్రమబద్ధీకరిస్తుంది.

2. సర్వాంగాసనం

భుజం నుంచి పాదాల వరకు శరీరాన్ని పైకెత్తాలి.
ఈ ఆసనం శరీరంలో ఎండోక్రైన్ వ్యవస్థ నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తుంది. థైరాయిడ్ గ్రంథి మీద ఒత్తిడి కలిగిస్తుంది. దీంతో రక్త సరఫరా సాఫీగా జరుగుతుంది. థైరాయిడ్ గ్రంథి పనితీరును ఎంతగానో మెరుగుపరుస్తుంది.

3. ఉష్ట్రాసనం

ఈ ఆసనం ఒంటె ఆకారాన్ని పోలి ఉంటుంది. మెడ వెనక్కి



సాగదీయడంతో థైరాయిడ్ గ్రంథిలో రక్త సరఫరా సక్రమంగా సాగుతుంది. ఒక్క థైరాయిడ్ గ్రంథికి మాత్రమే కాకుండా.. వెన్ను సమస్యల నుంచి కూడా ఉష్ట్రాసనం ఉపశమనం ఇస్తుంది.

4. సేతుబంధాసనం

ఈ భంగిమ వంతెన ఆకారంలో ఉంటుంది. మెడను కొంత సాగదీస్తూ వేసే సేతుబంధాసనం థైరాయిడ్ గ్రంథిలో రక్త ప్రస రణను మెరుగుపరుస్తుంది.
అయితే.. థైరాయిడ్ గ్రంథి ఆరోగ్యం విషయంలో యోగాను మాత్రమే నమ్ముకోకూడదు. ఇతర చికిత్సలతోపాటు అనుసరించాలి. నిపుణుల సలహా తప్పనిసరి.

# మధుమేహులకు మేలైన స్నాక్స్ ఇవే..!

దేశీ స్నాక్స్ మంచి ఫ్లేవర్‌తో పాటు పలు వెరైటీల్లో కోరుకున్న రుచుల్లో లభిస్తాయి. రకరకాల ఫుడ్ ఆప్షన్లు ఉన్నా ఆరోగ్యానికి మేలు చేసే స్నాక్స్‌ను ఎంపికచేసుకోవడం అంత సులభం కాదు. ముఖ్యంగా మధుమేహులకు సరైన స్నాక్స్ ఎంచుకోవడం కష్టం. అయితే ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగకుండా ఉండే ఆహార పదార్థాలను మధుమేహులు తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.
బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను నియంత్రిస్తూనే శరీరానికి అవసరమైన పోషకాలను అందించే ఆహార పదార్థాలను ఎంపిక చేసుకోవాలి. బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను నియంత్రిస్తూ, సరైన పోషకాలతో కూడిన ఐదు సులభమైన స్నాక్స్‌ను పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. వీటిలో ముఖ్యంగా చిక్‌పీ ఛాట్ ఎంతో టేస్టీగా ఉండటంతో పాటు ఆరోగ్యానికీ మేలు చేస్తుంది.
శనగలతో చాట్ మసాలా తీసుకోవడం ద్వారా రక్తంలో షుగర్ లెవెల్స్ నిలకడగా ఉండటంతో పాటు ఎక్కువ సేపు ఆకలి



వేయకుండా ఉంటుంది. ఇందులో ఆనియన్స్, టమాట, కీరా దోన, స్వీట్ కార్న్ వంటివి అవసరమైన పోషకాలను, యాంటీఆక్సిడెంట్స్‌ను అందించడమే కాకుండా చాట్‌ను లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉండేలా చేస్తాయి. ఇక వెజిటబుల్ ఉప్మా, స్ప్రౌటెడ్ మూంగ్ సలాడ్, స్టఫ్డ్ బెల్‌పెప్పర్స్, ఫ్లాక్స్ సీడ్స్‌తో కుకుంబర్ రైతా వంటి స్నాక్స్‌ను తీసుకోవచ్చు.

# గ్లకోమా.. జాగ్రత్త సుమా!

ఇంట్రా ఆక్యులర్ ప్రెషర్ (ఐఓపీ) ఎక్కువ కావడం వల్ల కంటి నరాలు దెబ్బతినడంతో ఏర్పడే రుగ్మతే.. గ్లకోమా. కంటి నుంచి మెదడుకు దృష్టి సంకేతాలను తీసుకెళ్లే బాధ్యత కంటి నరాలదే.
కాబట్టి గ్లకోమాను తొలిదశలోనే గుర్తించకపోతే చూపు కోల్పేయే ప్రమాదం ఉంది. విశ్వవ్యాప్తంగా 8 కోట్ల మంది గ్లకోమా బాధితులు ఉన్నారు. ప్రపంచ అంధత్వంలో దీని వాటా 12.3 శాతం. భారత్‌లో ఈ సంఖ్య కోటి ఇరవై లక్షల పైమాటే. వీరిలో దాదాపు 50 శాతం మంది బాధితులకు తమకు సమస్య ఉన్నట్టు తెలియదు. ఇక గ్లకోమా చుట్టూ సమాజంలో ఎన్నో అపోహలు ఉన్నాయి. వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నంచేయాలి.
అపోహ:కుటుంబ చరిత్ర వల్లే గ్లకోమా వస్తుంది.
నిజం:గ్లకోమా జన్యుపరమైన కారణాల వల్లే రాదు. కుటుంబ చరిత్ర గ్లకోమా ముప్పును పెంచినా.. ఇతర కారణాలూ ఉంటాయి. దీర్ఘకాలం ఆస్తమా స్టెరాయిడ్లు వాడటం, రుమటాయిడ్ ఆర్థరైటిస్ మందులు వేసుకోవడం, ఆటోఇమ్యూన్ వ్యాధులు, చర్మ పరిస్థితులు, కంటి గాయాలు లాంటివి గ్లకోమాకు దోహదం చేస్తాయి.
అపోహ: మందులు పనిచేయకపోతే ప్రత్యామ్నాయాల్లేవు.
నిజం: గ్లకోమా లక్షణాలు కనిపించగానే భయపడిపోకూడదు. మందుల వల్ల తగ్గకపోతే సర్జరీ, లేజర్ పద్ధతులు ఉండనే ఉన్నాయి. నిపుణుడైన కంటి వైద్యుణ్ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి. అంధత్వం బారినపడకుండా కాపాడుకోవాలి.
అపోహ:ఇంట్రా ఆక్యులర్ ప్రెషర్ ఎక్కువగా ఉంటేనే గ్లకోమా వస్తుంది.
నిజం:ఒక్క ఇంట్రా ఆక్యులర్ ప్రెషర్ (ఐఓపీ) వల్ల మాత్రమే కాదు.. ఇతర సమస్యల వల్ల కంటి నరాలు దెబ్బతిన్నప్పుడు కూడా గ్లకోమా వస్తుంది. ఆక్వియస్ హ్యూమర్ కారణంగా కండ్లలో ద్రవాల విడుదల తగ్గడంతో కంటి నరాలపై ఒత్తిడి పెరిగి, నరం దెబ్బతింటుంది.
అపోహ:మంచి కంటిచూపు ఉన్నవాళ్లకు గ్లకోమా రాదు.
నిజం:కంటిచూపు బాగా ఉన్నవాళ్లు సహా ఎవరికైనా గ్లకోమా రావొచ్చు. మంచి కంటిచూపు ఉన్నవాళ్లు గ్లకోమా లక్షణాలు ఓ మోస్తరు దశ నుంచి అడ్వాన్స్‌డ్ స్థాయికి చేరేవరకు గుర్తించకపోవచ్చు.. అంతే!
అపోహ:ఆహారంలో మార్పులతో గ్లకోమానివారణ సాధ్యం.
నిజం: కేవలం ఆహారంలో మార్పులతోనే గ్లకోమాను నివారించలేం. సమతుల ఆహారంతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి. అయినా ఇవేవీ చికిత్సకు ప్రత్యామ్నాయాలు కాదు.



అపోహ: గ్లకోమాపెద్దల్లోనే వస్తుంది.
నిజం: గ్లకోమా 20 నుంచి 50 ఏండ్ల వారికి వస్తుంది. అయితే, కంటి సమస్యల కారణంగా శిశువుల్లోనూ కనిపిస్తుంది. కాబట్టి గ్లకోమా వయసుతో సంబంధం లేకుండా అందరికీ వస్తుంది. కాకపోతే ఓపెన్ యాంగిల్ గ్లకోమా మాత్రం చాలావరకు పెద్దల్లోనే తలెత్తుతుంది. కొంతమంది శిశువుల్లో పుట్టుకతోనే గ్లకోమా ఉంటే, ఇంకొంతమంది పిల్లల్లోనేమో కంటి వ్యాధుల కారణంగా సెకండరీ గ్లకోమా వస్తుంది. వయో భేదాలను బట్టి గ్లకోమాలో వివిధ రకాలు ఉంటాయి.
అపోహ: కాటరాక్ట్‌ను పట్టించుకోకపోతే వస్తుంది.
నిజం: కాటరాక్ట్, గ్లకోమా రెండూ వేర్వేరు సమస్యలు. కంటి కటకం మీద పొరవల్ల కాటరాక్ట్ వస్తుంది. రెండిటి ముప్పు కారకాలు ఒకటే అయినా కాటరాక్ట్- గ్లకోమాగా, గ్లకోమా- కాటరాక్ట్‌గా పరిణమించవు. కాటరాక్ట్ 40 ఏండ్ల తర్వాత తలెత్తుతుంది. దీన్ని చికిత్సతో సరిచేయవచ్చు. అదే గ్లకోమా ఏ వయసువారికైనా రావచ్చు. డయాబెటిస్ రోగులకు ముప్పు మరీ ఎక్కువ.
అపోహ:డిజిటల్ తెరలు గ్లకోమా ముప్పు పెంచుతాయి.
నిజం: దీనికి శాస్త్రీయమైన ఆధారాలు లేవు. కాకపోతే మయోపియా- హ్రస్వదృష్టి ఉన్నవాళ్లు ఎక్కువసేపు స్క్రీన్లకు అతుక్కుపోతే మాత్రం గ్లకోమా ముప్పు ఎక్కువే.

నిర్లక్ష్యం వద్దు

గ్లకోమా పట్ల అపోహలు తొలగించుకుని నిజాలు తెలుసుకోవాలి. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. తొలిదశలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలి. తరచూ కంటి పరీక్షలు తప్పనిసరి. కుటుంబంలో ఎవరికైనా గ్లకోమా ఉంటే..తర్వాతి తరం వాళ్లు తరచుగా పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి.

# కీళ్ల నొప్పులా.. ఇలా చేస్తే కచ్చితంగా తగ్గుతాయట !

మారుతున్న జీవన శైలి, మన ఆహారపు అలవాట్ల కారణంగా చిన్న వయసులోనే చాలామంది కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. మనం తీసుకునే ఆహారాలన్నీ దాదాపు రసాయనాలతోనే తయారవడంతో పాటు..
కూర్చున్న చోటే అన్ని పనులు చేస్తుండటం ఇందుకు కారణాలు కావచ్చు. ప్రతి ఐదుగురిలో కనీసం ముగ్గురు కీళ్ల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వీటి నుంచి బయట పడేందుకు వాకింగ్, రన్నింగ్ తో పాటు చిన్న చిన్న వ్యాయామాలు చేయడం అలవాటు చేసుకోక తప్పదు. దీంతో పాటుగా కీళ్ల నొప్పులను నయం చేసేందుకు సహాయపడే ఆహారాన్ని తీసుకుంటూ ఉండాలి. మీరు కీళ్ల నొప్పులతో బాధపడుతున్నట్లయితే మీరు ముందు చేయాల్సిన పని ఏంటంటే.. మీ శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేటెడ్ గా ఉంచడం. కింద రాసి ఉన్న కొన్ని పానీయాలు కీళ్ల సమస్య నుంచి మీకు ఉపశమనం కలిగిస్తాయి. అవేంటో చదివేయండి మరీ..

గ్రీన్ టీ

గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు, పాలీఫెనోల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉంటాయి. ఇది ఆక్సీకరణ ఒత్తిడి నుంచి మిమ్మల్ని కాపాడి.. కీళ్ల నొప్పలు రాకుండా సహాయపడుతుంది.

పాలు

పాలు తాగడం వల్ల శరీరానికి కాల్షియం, విటమిన్-డీలతో పాటు ప్రొటీన్లు మెండుగా లభిస్తాయి. ఇవి మీ ఎముకలను, కీళ్లను ధృఢంగా మార్చి కీళ్ల సమస్యలను తగ్గిస్తాయి.
పాలలో చిటికెడు ఇంగువ కలిపి తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

నారింజ రసం

విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే నారింజ



రసం.. మీ కీళ్ల ఆరోగ్యానికి బాగా సహాయపడతుంది.

చెర్రీ జ్యూస్

చెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి కీళ్ల నొప్పులను తగ్గించడమే కాక, ఇతర సమస్యల నుంచి పోరాడే శక్తినిస్తాయి.

నీరు

శరీరంలో అన్ని భాగాలు చక్కగా పని చేయాలంటే.. నీరు పుష్కలంగా తాగడం తప్పనిసరి. రోజంతా ఎక్కువ నీరు తాగుతుండటం వల్ల మీ కీళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.
వాతావరణం చల్లగా మారినా సరే, వానకాలంలో తగిన మోతాదులో నీళ్లు తాగాల్సిందే. ఈ కాలంలో వాతావరణంలో కొన్నిసార్లు తేమ ఎక్కువ అవుతుంది. దీంతో అధికంగా చెమట పడుతుంది. శరీరం నుంచి ఫ్లూయిడ్స్ బయటికి వెళ్లిపోతాయి. కాబట్టి, రోజుకు కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్లు తప్పనిసరి.
గమనిక: ఈ కథనం కేవలం పాఠకుల అవగాహన కోసం మాత్రమే. వైద్యులు, నిపుణులు, పలు రకాల అధ్యయనాల ప్రకారం ఈ వివరాలు అందించడం జరిగింది. ఇవి పాటించే ముందు కచ్చితంగా వైద్యులను, డైటీషియన్లను సంప్రదించి తుది నిర్ణయం తీసుకోగలరు.

# ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు తాగుతున్నారా..? అయితే ఈ ముప్పు తప్పదు..!

పనిమీద బయటికి వెళ్తాం. దారిలో ఎక్కడో దాహమేస్తుంది. వెంటనే మినరల్ వాటర్ బాటిల్ కొనుక్కున్ని దాహార్తి తీర్చుకుంటాం. అయితే, ప్లాస్టిక్ నీళ్ల బాటిళ్లలో వేలకొద్ది అతిసూక్ష్మమైన ప్లాస్టిక్ రేణువులు ఉంటాయని తాజా అధ్యయనం ఒకటి హెచ్చరించింది. కంటికి కనిపించని ఈ ప్లాస్టిక్ రేణువులు మన ఆరోగ్యానికి నష్టం చేస్తాయని తెలిపింది.
అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయ పరిశోధకుల బృందం నిర్వహించిన ఈ అధ్యయనం 'ప్రొసీడింగ్స్ ఆఫ్ ద నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' జర్నల్‌లో ప్రచురితమైంది. ఇక బాటిళ్లలోని నీటిలో ప్లాస్టిక్ రేణువులను గుర్తించడానికి స్టిమ్యులేటెడ్ రామన్ స్కాటరింగ్ మైక్రోస్కోపీని ఉపయోగించారు. తమ అధ్యయనం కోసం పరిశోధకులు మూడు ప్రముఖ వాటర్ బ్రాండ్లను ఎంచు కున్నారు. ప్లాస్టిక్ రేణువులను 100 నానో మీటర్ల వరకు విభజించుకుని విశ్లేషించారు.
ఒక లీటరు నీళ్లలో 1,10,000 నుంచి 3,70,000 వరకు రేణువులు ఉన్నట్టు గుర్తించారు. వీటిలో 90 శాతం నానోప్లాస్టిక్ అయితే, మిగిలినవి అంతకంటే పెద్దవైన మైక్రోప్లాస్టిక్ రేణువులు. ఇంతకు ముందు అంచనాలతో పోలిస్తే ఈ సంఖ్య పది నుంచి వంద రెట్లు ఎక్కువ. మైక్రోప్లాస్టిక్‌తో పోలిస్తే నానోప్లాస్టిక్ కణాలు మన పేగులు, ఊపిరి తిత్తుల ద్వారా నేరుగా రక్తంలో కలిసి పోతాయి. రక్తం ద్వారా గుండె, మెదడు తదితర అవయవాలకు



చేరుకుంటాయి. కణాల్లోకి నేరుగా కూడా చొచ్చుకుపోతాయి. గర్భిణి బొడ్డుతాడు నుంచి కడుపులో ఉన్న పిల్లల శరీరాలకూ చేరుకుంటాయి.
'ఇంతకుముందు ఇదో బ్రహ్మపదార్థం (డార్క్ ఏరియా). అయితే, టాక్సిసిటీ అధ్యయనాలు బాటిళ్లలో ఏముందనే గుట్టువిప్పే ప్రయత్నం చేస్తున్నాయి'' అంటారు కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన పర్యావరణ రసాయన శాస్త్రవేత్త బీజాన్ యాన్. మొత్తానికి, ఇప్పటివరకు మనకు తెలియని ప్రపంచాన్ని గమనించడానికి ఈ పరిశోధన తలుపులు తెరుస్తుందని ఆయన పేర్కొన్నారు. కాకపోతే, నోరు పిడచకట్టుకుపోతుంటే మాత్రం.. ఇవన్నీ పక్కనపెట్టి అందుబాటులో ఉన్న మంచినీళ్లు తాగేయాలని పరిశోధకులు సూచించారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**